మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలూకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం.. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 166 | కర్నూలు | ఆదివారం జూలై 13 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు

## తుది నివేదిక వచ్చిన తరవాతనే పూర్తి అవగాహన
## మీడియాతో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు



విశాఖపట్టణం,జూలై12(శ్రీచక్ర) : అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఇచ్చిన ప్రాథమిక నివేదికపై కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. విమాన ప్రమాదంపై అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని విశాఖపట్నంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ అన్నారు. తుది నివేదిక వచ్చేవరకు వేచి చూడాలని సూచించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు-, సిబ్బంది మన దగ్గర ఉన్నారు. వారు పౌర విమానయానానికి వెన్నెముక వంటివారు. ఈ రంగానికి వారే ప్రధాన వనరులు. వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం మా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇలాంటి సమయంలో ఎలాంటి నిర్ధరణకు రాకుండా తుది నివేదిక కోసం వేచిచూద్దామని తెలిపారు. గత నెలలో జరిగిన అహ్మదాబాద్-లండన్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో నివేదిక ప్రాథమిక నివేదికను వెల్లడించింది. ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు ఆఫ్ కావడంతో, ఇంజన్లకు ఇంధన సరఫరా నిలిచిపోయినట్లు తేలింది. అయితే, ఇలా ఎందుకు జరిగిందనే దానిపై మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉంది. ఈ నివేదికపై పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు శనివారం స్పందించారు. దీనిపై మనం ఇప్పుడే ఏలాంటి నిర్ధారణకు రాకూడదని చెప్పారు. మనకు ప్రపంచంలోనే అత్యుత్తమ పైలట్లు-, సిబ్బంది ఉన్నారని తాను నమ్ముతున్నానని, దేశంలో పైలట్లు, సిబ్బంది చేస్తున్న అన్ని ప్రయత్నాలను అభినందిస్తున్నానని చెప్పారు. వారే పౌర విమానయానానికి వెన్నెముక అని చెప్పారు. కాబట్టి మనం ఇప్పుడే ఏ నిర్ణయానికి రాకుండా, తుది నివేదిక కోసం వేచి చూద్దామని విలేకరులతో అన్నారు.

# పేర్ని నానిపై కేసు నమోదు..



మాజీ మంత్రి పేర్ని నానిపై కృష్ణా జిల్లా అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల్లో జరిగిన వైసీపీ కార్యకర్తల సమావేశాల్లో రప్పా రప్పా అనటం కాదు చేసి చూపించండి.. అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. పేర్ని నాని వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలంటూ టీడీపీ రాష్ట్ర నేత కనపర్తి శ్రీనివాసరావు.. అవనిగడ్డ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ బియ్యం దొంగ పేర్ని నాని.. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. మరోవైపు పేర్ని నాని వ్యాఖ్యలపై అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ, జనసేన పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కృష్ణా జిల్లాలో నిర్వహించిన బాబు ష్యూరిటీ మోసం కార్యక్రమాల్లో మాజీ మంత్రి పేర్ని నాని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'లోకేష్ రెడ్ బుక్ అంటే.. మీరు రప్పా రప్పా అంటున్నారు.. ఏదైనా చేయాలంటే చీకట్లో కన్నుకొడితే అయిపోవాలే తప్ప.. రప్పా రప్పా అని అనటం కాదు.. అంటూ కార్యకర్తలకు సూచించారు. ఈ వ్యాఖ్యలు వైరల్ కావడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కుర్చీ దొరికితే వదలొద్దు.. డీకే ఆసక్తికర వ్యాఖ్యలు



బెంగళూరు(శ్రీచక్ర) : కర్ణాటకలో నాయకత్వ మార్పుపై ఊహాగానాలకు ఇప్పట్లో తెరపడేలా కనిపించడం లేదు. ఐదేళ్లు సీఎంగా కొనసాగుతా నంటూ సిద్ధరామయ్య పదేపదే చెబుతుండగా, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పరోక్షంగా సీఎం కుర్చీపై తనకున్న ఆశలను చెప్పకనే చెబుతున్నారు. బెంగళూరు అడ్వకేట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కేంపేగౌడ్ జయంతి ఉత్సవాల్లో డీకే శివకుమార్ తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'కుర్చీ దొరికితే వదలొద్దు' అంటూ ఆయన వ్యాఖ్యా నించారు.కార్యక్రమంలో పలువురు లాయర్లు సీట్లు ఖాళీగా ఉన్నా కూర్చోకపోవడాన్ని డీకే ప్రస్తావిస్తూ... 'ఇక్కడ చాలా మంది లాయర్లు సీట్లు ఖాళీగా ఉన్నా కూర్చోవడం లేదు. మేమంతా ఒక కుర్చీ కోసం తీవ్ర పోరాటాలు చేస్తుంటాం. కుర్చీ సంపాదించడం అంత సులభం కాదు. మీకు కూర్చునే అవకాశం వస్తే అందులో కూర్చోవాలి. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి' అని నవ్వుతూ వ్యాఖ్యానించారు. కర్ణాటకలో అధికార పోరాటం అంశాన్ని డీకే నేరుగా ప్రస్తావించనప్పటికీ 'చైర్' అనే పదాన్ని సందర్భోచితంగా ప్రస్తావించడంతో ఆడిటోరియంలో నవ్వులు వెల్లివిరిసాయి.కర్ణాటకలో 2023లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు అధికార పంపకాల విషయంలో సిద్ధరామయ్య, డీకే మధ్య ఒక అవగాహన కుదిరిందనే వాదన మొదట్నించీ వినిపిస్తోంది. మొదటి రెండున్నరేళ్లు సిద్ధరామయ్య సీఎంగా పగ్గాలు పట్టుకుంటే, తక్కిన రెండున్నరేళ్లు డీకే పగ్గాలు చేపడతారనేది ఆ ఒప్పందం. అయితే దీనిపై కాంగ్రెస్ పార్టీ అవునని కానీ కాదని కానీ ఇంతవరకూ తేల్చిచెప్పలేదు. దీనిపై సిద్ధరామయ్య గురువారంనాడు సూటిగా స్పందించారు. సీఎం సీటు ఖాళీగా లేదని, తాను ఐదేళ్లు అధికారంలో ఉంటానని తేల్చిచెప్పారు. నాయకత్వం అంశం అధిష్ఠానం వద్ద లేదని, అది పరిష్కారమైందని, కాంగ్రెస్ అధిష్ఠానం తనకు పూర్తి బాసటగా ఉందని చెప్పారు. ఢిల్లీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన డీకే సైతం సిద్ధరామయ్య వ్యాఖ్యలపై ఆచితూచి స్పందించారు. 'హైకమాండ్ ఏమి చెప్పిందో సిద్ధరామయ్య ఇప్పటికే చెప్పారు. మీ ప్రశ్నలన్నింటికీ ఆయన సమాధానమిచ్చారు' అని డీకే అన్నారు. తనకు ఎలాంటి తొందరా లేదని, మీరెందుకు తొందర పడుతున్నారని మీడియాను ప్రశ్నించారు.

# ఏపీలో వైసీపీ నేతలు శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారు.. మంత్రి డీబీవీ స్వామి ఫైర్



పార్వతీపురం(శ్రీచక్ర) : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రప్పా రప్పా అనడంలో ఒక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిగా మీ భాషా అదేనా అని ప్రశ్నించారు. వైసీపీని ప్రజలు ఎప్పుడో మానసికంగా నరికి అవతల పడేశారని విమర్శించారు. మన్యం జిల్లాలో మంత్రి పర్యటించారు. మన్యం జిల్లా కేంద్రంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి డీబీవీ స్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బొనేల విజయచంద్ర, కూటమి నేతలు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడారు. యథా రాజా తథా ప్రజా అనే చందంగా ఈరోజు రాష్ట్రంలో విపక్ష పార్టీ వైసీపీ పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. ప్రజలు వైసీపీని ఎప్పుడో చీత్కారించారని అయినా ఆ పార్టీ నేతల్లో మార్పు రావడం లేదని మండిపడ్డారు. జగన్‌కి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా.. 151 నుంచి 11 సీట్లకు పడిపోతే వారి పరిస్థితి ఇంకా అర్థం కావడం లేదని విమర్శించారు. పదిమంది కలిసి గుంపులుగా వెళ్లి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏపీలో శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ నేతలు కారకులు అవుతున్నారని మంత్రి బాల వీరాంజనేయ స్వామి మండిపడ్డారు.గత ఎన్నికల ఫలితాల్లో జగన్ మోహన్ రెడ్డి నిరంకుశ, అవినీతి పరిపాలనకు ప్రజలు గుణపాఠం చెప్పి.. ప్రతిపక్ష హోదా దక్కకుండా.. ఘోరంగా ఓడించారని.. అయినా వారికి బుద్ధి రావడం లేదని ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ విమర్శించారు. ఇవాళ(శనివారం) అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో కొనకళ్ల నారాయణ మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కనీవినీ ఎరుగని రీతిలో కూటమి ప్రభుత్వానికి అత్యంత అధిక మెజార్టీతో అధికారాన్ని ప్రజలు ఇచ్చారని ఉద్ఘాటించారు

కొనకళ్ల నారాయణ.వైసీపీ నేతలు ఓడిపోయిన అవమానంతో, అసూయతో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రప్పా.. రప్పా.. చీకట్లో కన్నుకొడితే పని అయిపోవాలని.. తలలు లేచిపోవాలని మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు దేనికి సంకేతమని ప్రశ్నించారు. మాజీ మంత్రిగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్న పేర్ని నాని ప్రజాస్వామ్యన్ని రక్షించే విధంగా మాట్లాడాలని.. కానీ, హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడటం దారుణమని అన్నారు కొనకళ్ల నారాయణ.ఆంధ్రప్రదేశ్‌లో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తోందని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వంలో హింసను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించరని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ.. ఏపీని అవినీతిమయంగా, ఆరాచకంగా మార్చారని ధ్వజమెత్తారు. గతంలో టీడీపీ నాయకులపై, కార్యకర్తలపై వైసీపీ నేతలు దాడులు చేసి, హత్యలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అది వైసీపీ సంస్కృతిని అందుకనే ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పారని కొనకళ్ల నారాయణ పేర్కొన్నారు.

# గుడివాడలో ఉద్రిక్తత..

## భారీగా మోహరించిన పోలీసు బలగాలు..



విజయవాడ:(శ్రీచక్ర) గుడివాడలో ఉదయం నుంచి ఉద్రిక్తత కొనసాగుతోంది. మరోవైపు వైసీపీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిరసనల మధ్యే కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో మీటింగ్ జరిగే ప్రాంతానికి వెళ్తున్న జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక వాహనాన్ని నాగవరపు పాడు జంక్షన్ వద్ద టీడీపీ మహిళ కార్యకర్తలు అడ్డుకున్నారు. తాను మీటింగ్ జరిగే ప్రాంతానికి వెళ్లి తీరాలంటూ ఆమె భీష్మించుకుంది. దీంతో పోలీసులకు కలుగజేసుకుని ఆమె వాహనాన్ని అక్కడ నుంచి పంపించేశారు. ఈ సమావేశానికి పేర్ని నాని వస్తారంటూ వైసీపీ శ్రేణులు ప్రచారం చేస్తున్నాయి. ఒకవేళ పేర్ని నాని వస్తే అడ్డుకొని తీరుతామంటూ టీడీపీ కార్యకర్తలు చెబుతున్నారు. పోలీసులకు ఇరు పార్టీల నేతలకు నచ్చజెబుతున్నారు.గుడివాడ నియోజకవర్గం లింగవరంలో వైసీపీ నేత కొడాలి నానికి సంబంధించిన కన్వెన్షన్ సెంటర్‌లో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ.. కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రి కొడాలి నాని, జిల్లా వైసీపీ నాయకులు హాజరుకాలేదు. దీంతో స్థానికుల నేతృత్వంలోనే సమావేశాన్ని నిర్వహించారు.

# ఈసీ కీలక నిర్ణయం.. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ..!!




ఢిల్లీ:(శ్రీచక్ర) ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపట్టనున్నట్లు కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు తెలిపారు. ఆగస్టులో ఓటర్ల జాబితా సవరణని ప్రారంభించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. బీహార్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై ఇప్పటికే పెద్ద ఎత్తున విమర్శలు, ఆరోపణలు వస్తున్నాయి.ప్రత్యేక సవరణకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తూనే ఈసీకి సుప్రీంకోర్టు కొన్ని సూచనలు చేసింది. బీహార్ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళనాడు తదితర రాష్ట్రాల్లోనూ ఇదే ప్రక్రియను చేపట్టనుందని ప్రచారంజరుగుతోంది .ఎన్నికలుజరిగే రాష్ట్రాలే కాకుండా దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సిద్ధమవుతున్నట్లు కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఆయా రాష్ట్రాల ఎన్నికల సంఘం అధికారులకు తెలిపారు.

# నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు



. హైదరాబాద్,జూలై12(శ్రీచక్ర) : అది,సోమ వారాల్లో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల పండుగ ఏర్పాట్లు ఘనంగా జరిగాయి.ఉదయం నుండి ఘటం,రంగం పోతరాజులల విన్యాసాల అనంతరంబోనాల సమర్పణ ప్రారంభమౌతుంది.బోనాల సందర్భంగా.ఆలయ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది.ప్రముఖులు, వి ఐ పి ల.సందడి నేపథ్యంలో బోనాల సమర్పణలు రెండు వరుసలు ఏర్పాటు చేశారు. ఏ సి పి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటైంది.ఆదివారం సోమవారం రెండురోజులు బోనాలు ఉత్సవాలు జరుగుతున్నాయి. దోమకొండలో నేడు బోనాలు....కామారెడ్డి జిల్లా దోమకొండ లో స్తానిక చాముండేశ్వరీ ఆలయం వద్ద ఉజ్జయిని మహంకాళి బోనాలకు ఏర్పాట్లు ఘనంగా జరిగాయి. మండలకేంద్రంలో ప్రజలందరూ అమ్మవారికి ఈ సందర్భంగా బోనాలు సమర్పిస్తారు.ఉదయమే అమ్మవారికి భిషేక.పూజలు నిర్వహించి,రంగం,పోతురాజుల .అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు.

# సంపాదకీయం

## మళ్లీ తెరపైకి త్రిభాష వివాదం

మహారాష్ట్రలో భాషా వివాదం దుమారం రేపుతోంది. ఇటీవల ఓ స్థానిక చిరు వ్యాపారి మరాఠీ మాట్లాడేందుకు నిరాకరించడంతో అతనిపై మహారాష్ట్ర నవ నిర్మాణ సేన కార్యకర్తలు దాడి చేసిన సంగతి తెలిసిందే. దీంతో అక్కడి స్థానిక వ్యాపారులు ఆందోళనలు చేపట్టారు. దీనికి నిరసనగా రాజ్‌థాక్రే ఆధ్వర్యంలోని కార్యకర్తలు థానేలో నిరసన ప్రదర్శనలు చేపట్టగా.. వాళ్లని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కూడా దీనిపై స్పందించారు. ట్రాఫిక్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని.. కార్యకర్తలు నిరసన చేసేందుకు పోలీసులు ఓ మార్గాన్ని కేటాయించారని చెప్పారు. కానీ వాళ్లు వినకుండా వేరే మార్గంలో వెళ్లడంతోనే పోలీసులు అడ్డుకున్నట్లు స్పష్టం చేశారు. మహారాష్ట్రలోని మరాఠీ, ఇంగ్లీష్ మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో హిందీ మూడో బోధన భాషగా ఆ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన రెండు ఉత్తర్వులను తిరిగి వెనక్కు తీసుకున్నప్పటికీ, భాషా వివాదం తీవ్రంగా కొనసాగుతూనే ఉంది. అయితే రాష్ట్రప్రభుత్వం త్రిభాషా విధానాన్ని అధ్యయనం చేయడానికి ప్రఖ్యాత ఆర్థికవేత్త డాక్టర్ నరేంద్ర జాదవ్ నేతృత్వంలో కమిటీని నియమించింది. ఈ పాఠశాలల్లో మూడో భాషగా హిందీని తప్పనిసరి చేస్తూ ఏప్రిల్ 16న మహారాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ విద్యావిధానం (ఎన్ఇపి) 2020 నిబంధనల ప్రకారం ఈ ఉత్తర్వులు జారీ చేసినట్టు వివరించింది. 'ప్రస్తుతం రాష్ట్రంలో ఇంగ్లీష్, మరాఠీ మాధ్యమ పాఠశాలల్లో గ్రేడ్ 1 నుంచి గ్రేడ్ 4 వరకు రెండు భాషల విద్యావిధానం కొనసాగుతోంది. అయితే రాష్ట్ర విద్యా విధాన 2024 రూపకల్పన ప్రకారం అన్ని పాఠశాలల్లో హిందీని తప్పనిసరి మూడో బోధన భాషగా గ్రేడ్ 1 నుంచి గ్రేడ్ 4 వరకు అమలు చేస్తున్నాం' అని ఆ ఉత్తర్వు పేర్కొంది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఇంగ్లీష్, మరాఠీ మీడియం స్టేట్ బోర్డ్ స్కూళ్లలో గ్రేడ్ 5 లోనే మూడో భాష బోధన అమలవుతోంది. ఇతర మీడియం స్కూళ్లలో ప్రాథమిక విద్యలో త్రిభాష విద్యావిధానం ఇప్పటికే అమలవుతోంది. ఈ విధమైన ప్రభుత్వ నిర్ణయంలో రెండు కారణాలపై వ్యతిరేకత భారీ స్థాయిలో చెలరేగింది. మొదటిది ప్రాథమిక పాఠశాలల్లో గ్రేడ్ 1 నుంచి గ్రేడ్ 5 వరకు మూడో భాషా బోధన రుద్ద కూడదు. రెండోది హిందీని విధింప చేయడం. ప్రాంతీయ భాషా సమాజాలు, విద్యావేత్తలు, పౌరసమాజ సభ్యులు, ప్రఖ్యాత సాహితీ వేత్తలు హిందీని బలవంతంగా రుద్దడంపై తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు. ఇది మహారాష్ట్ర సంస్కృతిపై పెత్తనం చెలాయించే ప్రయత్నమే అని ధ్వజమెత్తాయి. తక్షణం దీన్ని రద్దు చేయాలని కోరుతూ మహారాష్ట్ర ప్రభుత్వ స్వంత భాషా కమిటీ ప్రభుత్వానికి లేఖరాసింది. ప్రాథమిక పాఠశాలల్లో త్రిభాష బోధన విధానాన్ని పిల్లలపై బలవంతంగా ఎందుకు రుద్దుతున్నారని, అలాగే హిందీని ఎందుకు విధిస్తున్నారని విద్యానిపుణులు ప్రశ్నిస్తున్నారు. హిందీ, హిందూ, హిందుస్థాన్ సిద్ధాంతాన్ని బలవంతంగా అమలు చేయడానికి ఆర్ఎస్ఎస్ ప్రణాళిక అని విమర్శిస్తున్నారు. మహారాష్ట్రలోని మరాఠీలు తమ భాష, సంస్కృతి ఉనికికి ఎక్కడా ఎలాంటి నష్టం రాకూడదని గట్టిగా ఎదిరిస్తున్నారు. భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్నిర్మాణం కోసం ఉద్యమం సాగిన తరువాత ఇప్పుడు మహారాష్ట్రలో జరుగుతున్న ఉద్యమం చారిత్రాత్మకమైనదని చెప్పవచ్చు. హిందీని బలవంతంగా రుద్దడంపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా యావత్ రాష్ట్రం నిలబడిందని మరాఠీ అభ్యాస్ కేంద్ర అధినేత దీపక్ పన్వార్ పేర్కొన్నారు. తీవ్రమైన వ్యతిరేకత రావడంతో ప్రభుత్వ తీర్మానాన్ని సవరిస్తామని, హిందీ తప్పనిసరి కాదని మహారాష్ట్ర విద్యామంత్రి దాదా భూసే ప్రకటించవలసి వచ్చింది. జూన్ 17న ప్రభుత్వం తీర్మానాన్ని సవరించింది. పాఠశాలల్లో హిందీ సాధారణ భాష అని పేర్కొంది. విద్యార్థులు తమ మూడో భాషగా దేశంలోని ఏ భాషనైనా నేర్చుకోవచ్చని స్పష్టం చేసింది. అయితే కనీసం 20 మంది విద్యార్థులైనా కలిసి డిమాండ్ చేయడం తప్పనిసరి నిబంధనగా సూచించింది. హిందీ కాకుండా దేశంలో మరే భాషనైనా నేర్చుకుంటామని కనీసం 20 మంది విద్యార్థులైనా కలిసివస్తే వారికి ఆ భాషా ఉపాధ్యాయుడ్ని ప్రభుత్వం అందుబాటులో ఉంచుతుందని లేదా ఆన్‌లైన్ ద్వారా నేర్చుకునే నిబంధన అమలు చేస్తుందని సవరించిన ప్రభుత్వ తీర్మానం పేర్కొంది. ఈ హిందీ భాషా వివాదం రాజ్ థాకరే మహారాష్ట్ర నవనిర్మాణ సేనకు రాజకీయంగా ఒక ఊపునిచ్చింది. ఇది ఆర్ఎస్ఎస్ సిద్ధాంతపరమైన భాషా దురభిమానంగా విమర్శించింది. 'మనమంతా హిందువులం. హిందీలం కాం' అని రాజ్ థాకరే వ్యాఖ్యానించారు. అంతేకాకుండా గత ఇరవై ఏళ్లుగా ఎడమొగం పెడమొగంగా దూరంగా ఉంటున్న థాకరే సోదరులు ఏకం కావడానికి దారిచూపించింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించి ఆందోళన చేపట్టడానికి సోదరులిద్దరూ చేతులు కలిపారు. ఉమ్మడిగా ర్యాలీలు నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ కూడా ప్రభుత్వ నిర్ణయానికి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో గ్రేడ్ 4 వరకు హిందీని రుద్దకూడదని స్పష్టం చేశారు. ఇది మహారాష్ట్ర సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంటున్న మహాయుతి వర్గం ఏక్‌నాథ్ షిండేను ఇరకాటంలో పడేసింది.

# మళ్లీ సీనియర్లకు కాల్....

కాకినాడ, జూలై 12, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుత మంత్రి వర్గంలో దాదాపు పది మందిపై అసంతృప్తిలో ఉన్నారని తెలిసి సీనియర్ నేతలలో ఆశలు పెరిగాయి. మార్పులు తప్పవని మొన్న జరిగిన మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు, వార్నింగ్ ల తర్వాత మళ్లీ పెద్దోళ్లలో ఆశలుపెరుగుతు?న్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా సీనియారిటీ అని పక్కన పెట్టారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎప్పుడు బాధ్యతలను స్వీకరించినా ఖచ్చితంగా కొందరు కేబినెట్ లో ఉంటారు. గత మూడు సార్లు అదే జరిగింది. 1995, 1999, 2014 లో చంద్రబాబు కాబినెట్ ఆ ఫేస్ లే ఎక్కువగా కనిపిస్తాయి. కానీ 2024 ఎన్నికల ఫలితాల తర్వాత కేబినెట్ కూర్పులో కొత్త ముఖాలకు చోటు కల్పించారు. సీఎం అంటే అదేనంటూ... చంద్రబాబు మంత్రివర్గం సమావేశంలో మరొక మాట కూడా అన్న విషయాన్ని సీనియర్ నేతలు గుర్తు చేస్తున్నారు. 1995 నాటి ముఖ్యమంత్రిని తనలో చూస్తారని చంద్రబాబు చెప్పడాన్ని బట్టి చూస్తే నాటి నుంచి అనేక మంది మంత్రులు యాక్టివ్ గా ఉండేవారు. మీడియా సమావేశాలు ఎప్పటికప్పుడు పెడుతూ అప్పటి ప్రతిపక్షాలపై విమర్శలు తీవ్ర స్థాయిలో చేసేవారు. సబ్జెక్ట్ పై అవగాహన ఉండటంతో అనర్గళంగా మీడియా అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానం చెప్పేవారు. నీటిపారుదల శాఖ కాని, హోంశాఖ కానీ, విద్యుత్తు శాఖ కానీ, వ్యవసాయ శాఖ, ఆర్థిక శాఖ ఇలా అన్ని శాఖలపై అందరూ పట్టున్న వారే కావడంతో విపక్షాల విమర్శలకు దీటైన సమాధానం గణాంకాలతో చెప్పేవారు. అయితే ఇప్పుడున్న కొత్త మంత్రుల్లో కొందరు, సీనియర్ నేతలుగా ఉన్న మరికొందరు ఎందుకో పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. సీనియర్ నేతలకు ప్రాధాన్యత కలిగిన శాఖలను ఇచ్చినప్పటికీ వారు సరైన టైంలో సరైన రీతిలో స్పందించలేదన్న కొరవ చంద్రబాబు లో స్పష్టంగా కనపడుతుంది. అది ప్రతిపక్షానికి అడ్వాంటేజీగా మారుతుందన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. భయమా? లేక అవగాహన లోపమో? తెలియదు కానీ గత ఏడాది కాలంలో మంత్రివర్గంలో చాలా మంది మౌనంగానే ఉంటుండటం విపక్షానికి వరంగా మారింది. సవాల్ కు ప్రతి సవాళ్లు లేవు. అలాగే విపక్షం చేసే కౌంటర్లకు తిరిగి కౌంటర్ ఇచ్చే పరిస్థితి లేదు.

దీంతో చంద్రబాబు మార్చేయాలన్న యోచనకు వచ్చినట్లు చెబుతున్నారు. మార్పు ఎప్పుడన్నది తెలియకపోయినా .. మార్పు గ్యారంటీ అన్న సంకేతాలు మాత్రం బలంగా నేతల్లోకి వెళ్లాయి. చంద్రబాబు హెచ్చరికల తర్వాత కుర్ర మంత్రులు కొంత కలవరపడి స్పందిస్తున్నా అప్పటికే ఇచ్చిన సమయం దాటి పోవడంతో పాటు ఈ బ్యాచ్ తో ముందుకు వెళితే వచ్చే ఎన్నికల్లో నెగ్గుకు రావడం కష్టమేనని చంద్రబాబు అంచనాకు వచ్చారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. అందుకే సీనియర్లను తిరిగి మంత్రివర్గంలోకి తీసుకుని విపక్షాలకు ధీటుగా సమాధానం చెప్పడంతో పాటు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు, సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉపయోగపడుతుందని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. దీంతో పెద్దోళ్లు మళ్లీ పంచెలు బిగించి పసుపు పార్టీలో యాక్టివ్ అవుతున్నట్లే కనిపిస్తుంది.

# ఫోర్త్ సిటీటూ అమరావతి...

## కొత్త జాతీయ రహదారి...

హైదరాబాద్,జూలై 12, తెలంగాణ నుంచి ఎగుమతులు, దిగుమతులు సులభతరం చేసేందుకు సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంటోంది. అందులో భాగంగా హైదరాబాద్ ఫోర్త్‌సిటీ నుంచి ఏపీలోని అమరావతి వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, హైదరాబాద్ శివారులో డ్రైపోర్టు నిర్మాణం, అక్కడి నుండి మచిలీపట్నం పోర్టుకు రైలు మార్గం నిర్మించాలని ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టులు రెండు రాష్ట్రాల మధ్య వాణిజ్యం, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడతాయని తెలంగాణ అధికారులు ఏపీకి వివరించారు. వీటికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగా.. ఏపీ స్పందన కోసం తెలంగాణ ఎదురుచూస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా ఆధారిత అభివృద్ధి దిశగా కీలక అడుగులు వేస్తోంది. ఎగుమతులు, దిగుమతులను సులభతరం చేయడానికి కొత్త ఎక్స్‌ప్రెస్ హైవే, డ్రైపోర్ట్-పోర్ట్ రైలు మార్గాల నిర్మాణాన్ని ప్రతిపాదిస్తోంది. ఈ ప్రతిపాదనలు తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడంతో పాటు, ఏపీతో మెరుగైన అనుసంధానానికి మార్గం సుగమం చేయనున్నాయి. హైదరాబాద్ సమీపంలోని ఫోర్త్‌సిటీ నుంచి ఏపీలోని అమరావతి వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఇటీవల కేంద్ర హోంశాఖ నిర్వహించిన ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై జరిగిన సమావేశంలో ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి గ్రీన్‌సిగ్నల్ లభించింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని కేంద్ర ఉపరితల రవాణాశాఖకు సూచించింది. ప్రస్తుతం హైదరాబాద్-విజయవాడ మధ్య 65వ నంబరు జాతీయ రహదారి ఉంది. అయితే, కొత్త ఎక్స్‌ప్రెస్ హైవేను హైదరాబాద్ నుంచి కాకుండా హైదరాబాద్‌కు భవిష్యత్ నగరంగా అభివృద్ధి చేయాలని భావిస్తున్న ఫోర్త్‌సిటీ నుంచి నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఆలోచనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్అండ్‌బీ స్పెషల్ సీఎస్‌లతో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రోడ్లు భవనాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చర్చించారు. అమరావతి-ఫోర్త్‌సిటీని కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే వస్తే ఇది విజయవాడ-హైదరాబాద్ ప్రస్తుత జాతీయ రహదారికి సమాంతర రోడ్డు అవుతుందని తెలంగాణ అధికారులు ఏపీ అధికారులకు వివరించారు. ప్రస్తుత జాతీయ రహదారికి అటూఇటూగా 10 కి.మీ. దూరంలో దీన్ని నిర్మిస్తే ప్రత్యేక బెల్ట్‌లా తయారవుతుందని చెప్పారు. మధ్యలో ఉన్న ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ ఎలైన్‌మెంట్‌పై ఆంధ్రప్రదేశ్ స్పందన కోసం తెలంగాణ సర్కార్ ఎదురుచూస్తోంది. తీరప్రాంతం లేకపోవడంతో ఓడరేవులు లేవు. దీంతో బియ్యం, చమురు, ఎరువులు, సిమెంటు వంటి వస్తువుల ఎగుమతులు, దిగుమతులకు వ్యయప్రయాసలు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను అధిగమించడానికి, తెలంగాణ ప్రభుత్వం అమరావతి నుంచి వచ్చే ఎక్స్‌ప్రెస్ హైవేకు హైదరాబాద్ శివారులో ఏర్పాటుచేసే జంక్షన్ వద్ద డ్రైపోర్టు నిర్మించాలని భావిస్తోంది. ఈ డ్రైపోర్టు నుంచి మచిలీపట్నం నౌకాశ్రయం వరకు కొత్త రైలు మార్గం నిర్మించేలా కసరత్తు జరుగుతోంది. నౌకాశ్రయం తరహాలో డ్రైపోర్టులో కంటైనర్ యార్డులు, కార్గో నిర్వహణ వంటి కార్యకలాపాలు జరుగుతాయి. కొత్త ఎక్స్‌ప్రెస్ హైవేకి సమీపంలోనే డ్రైపోర్టు-మచిలీపట్నం నూతన రైలు మార్గం ఉండేలా తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఈ ప్రతిపాదనలు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వాణిజ్యాన్ని, రవాణాను మెరుగుపరచడమే కాకుండా, పారిశ్రామిక అభివృద్ధికి కూడా దోహదపడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వస్తే ఈ ప్రాజెక్టులు వేగవంతమయ్యే ఛాన్స్ ఉంది

# రాజాసింగ్ ఫ్యూచర్ ప్లాన్ ఏంటీ



హైదరాబాద్,, జూలై 12, (న్యూస్ పల్స్)గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భారతీయ జనతా పార్టీ ఆమోదించింది. దీంతో రాజాసింగ్ భవిష్యత్ నిర్ణయం ఎలా ఉంటుందన్న దానిపై చర్చ జరుగుతుంది. అయితే రాజాసింగ్ రాజీనామా చేసినప్పుడు ఆల్టర్నేటివ్ ప్లాన్ సిద్ధం చేసిపెట్టుకున్నట్లు సమాచారం. ఇటీవల బీజేపీ అధ్యక్ష పదవి కోసం రాజాసింగ్ తాను కూడా పోటీ చేసేందుకు పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చిప్పుడు నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారంటూ ఆయన పార్టీకి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా లేఖ సమర్పించారు. దీంతో పాటు పార్టీ అధ్యక్షుడిగా రామచందర్ రావు ఎంపికపై కూడా పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలను బీజేపీ అధినాయకత్వం సీరియస్ గా తీసుకుంది. తన రాజీనామా లేఖను కిషన్ రెడ్డికి ఇచ్చారు. రాజాసింగ్ రాజీనామాను ఆమోదించింది. .. అయితే రాజాసింగ్ పదకొండేళ్ల క్రితం బీజేపీలో చేరారు. వరసగా మూడు సార్లు రాజాసింగ్ కు బీజేపీ టిక్కెట్ ఇచ్చింది. దీంతో గోషామహల్ నుంచి మూడు సార్లు 2014, 2018, 2023 ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే వరస వివాదాలు ఆయన కొని తెచ్చుకున్నారు. బీఆర్ఎస్ హయాంలోనే ఆయనపై కేసులు నమోదయ్యాయి. జైలుకు కూడా వెళ్లి వచ్చారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంలోనూ, ఎంఐఎంపై విరుచుకుపడటంలోనూ బీజేపీ నేతల కంటే రాజాసింగ్ ముందుటారు. హిందుత్వం కోసమే తాను పనిచేస్తున్నట్లు రాజాసింగ్ చెబుతారు. అయితే మొన్న రాజీనామా చేసిన సమయంలోనూ తాను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో చేరబోనని, తనకు, ఆ పార్టీ సిద్ధాంతాలు పడవని తెలిపారు. బీజేపీలో చేరినా ఆయనకు తనకు పదవుల విషయంలో అన్యాయం జరిగిందని భావించారు. శాసనసభపక్ష పదవి కూడా ఆయనకు దక్కలేదు. అందుకు కారణం ఆయన ఎవరి మాటవినరు. తాను తప్ప మరెవ్వరూ హిందుత్వం కోసం పనిచేయరన్న భావనతో ఆయన ఉంటారు. తనకు మించిన హిందుత్వ వాది మరొకరు ఉండరని తనకు తానే అనుకుంటారు. అందుకే బీజేపీలో ఉన్న నేతలను కూడా లెక్కచేయరు. శాసనసభ పక్ష నేతగా పదవి దక్కకపోవడానికి కూడా రాజాసింగ్ వ్యవహార శైలి కారణమని, బీజేపీలో 90 శాతం మంది రాజాసింగ్ ను వ్యతిరేకిస్తారు కాబట్టి ఇటు ఆపదవితో పాటు అటు పార్టీలోనూ మూడు దఫాలు ఎమ్మెల్యేగా ఎన్నికయినా ఎలాంటి పదవులు దక్కలేదు. ఇది వాస్తవం.... కానీ రాజాసింగ్ మాత్రం రాజకీయాల నుంచి దూరం జరిగే అవకాశం లేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఆయన రాజీనామాను పార్టీ ఆమోదించడంతో ఇక తదుపరి ఎమ్మెల్యేపదవికి రాజీనామా చేస్తారంటున్నారు. ప్రస్తుతం రాజాసింగ్ అమర్ నాథ్ యాత్రలో ఉన్నారు. యాత్ర నుంచి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారంటున్నారు. అందుకు కారణం ఆయన శివసేనలో చేరతారంటున్నారు. శివసేనలో చేరి ఇక్కడ పార్టీ అభ్యర్థిగా ఉప ఎన్నికలో గెలిచి తన సత్తా ఏంటో గోషామహల్ లో చూపాలని రాజాసింగ్ సిద్ధమవుతున్నారని తెలిసింది. అందుకే ఆయన తన రాజీనామా ఆమోదించిందని తెలిసిన వెంటనే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న కలతో పగలనక, రాత్రనక పనిచేస్తున్న లక్షలాది మంది బీజేపీ కార్యకర్తల బాధను తాను ఢిల్లీకి తెలియచేయలేకపోయినా, తాను హిందుత్వం కోసమే పనిచేస్తుంటానని, హిందూ సమాజ హక్కులకసం తన గొంతుక వినిపిస్తుంటానని ట్వీట్ చేయడం దీనికి బలం చేకూరుస్తుంది. అదేజరిగితే ఉపఎన్నికలు జరిగితే గోషా మహల్ లో బీజేపీకి కష్టకాలమేనని చెప్పాలి.

# లారీని ఢీకొన్న బస్సు

## ముగ్గురికి గాయాలు

భీమడోలు,ముందుగా వెళుతున్న లారీని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వెనుక నుండి ఢీకొనడంతో బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జయింది. ఈ ఘటన భీమడోలు జాతీయ రహదారిలో గుండుగొలను తిరుమల డైరీ వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంటకు చోటుచేసుకుంది. బస్సులో 57 మంది ప్రయాణికులు ఉండగా వారిలో ముగ్గురు స్వల్పంగా గాయపడ్డారు. పోలీస్ హైవే సేఫ్టీ సిబ్బంది క్షతగాత్రులను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మంగినపూడి ఫైరింగ్ రేంజ్ ప్రాక్టీసులో పాల్గొన్న జిల్లా ఎస్పీ శ్రీ ఆర్. గంగాధరరావు

### ప్రతి ఒక్క బుల్లెట్ లక్ష్యాన్ని ఛేదించేలా తర్ఫీదు పొందాలి

### అత్యవసర సమయాల్లో ప్రజల, ప్రభుత్వ, ధన, ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలి

మచిలీపట్నంశనివారం మంగినపూడి లోని జిల్లా పోలీస్ ఫైరింగ్ రేంజ్ లో పోలీస్ అధికారులకు నిర్వహించిన ఫైరింగ్ సాధన ప్రక్రియలో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, పాల్గొని ఫైరింగ్ ప్రక్రియ గుర్చి అధికారులకు పలు సూచనలు చేసారు. ఫైరింగ్ సాధన ప్రక్రియలో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేసే అధికారులలో ఉత్సాహాన్ని, మనోధైర్యాన్ని నింపారు. ఈ ఫైరింగ్ లో ప్రతి అధికారి పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్ నందు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ ఫైరింగ్ రేంజ్ లో క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యం వహిస్తుంది. ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు ఫైరింగ్ జాగ్రత్తగా, ఏకాగ్రతతో చెయ్యాలి. ప్రతి ఒక్క బుల్లెట్ టార్గెట్ బుల్స్ ఐ పడే విధంగా తర్ఫీదు పొందాలన్నారు. కొత్తగా వచ్చిన ఆయుధాల గురించి పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకొని అత్యవసర సమయాలలో ప్రజల, ప్రభుత్వ, ధన,ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమని, అదేవిధంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని జిల్లా పోలీసు శాఖ యొక్క ఉన్నతి కోసం ముందడుగు వేయాలని సూచించారు.

# నేడు ఎర్రగుడి గ్రామానికి ఎమ్మెల్యే శ్యాంబాబు రాక

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి హాజరుకానున్న ఎమ్మెల్యే.

### రాంపల్లి గ్రామంలో నిర్వహించు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం 20 కి వాయిదా.

### మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరి

.తుగ్గలి: తుగ్గలి మండల పరిధిలోని గల ఎర్రగుడి గ్రామానికి ఆదివారం రోజు సాయంత్రం నాలుగు గంటలకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకట రాముడు చౌదరిలు తెలియజేశారు. శనివారం రోజున విలేకరుల సమావేశంలో వారుమాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని,ఏడాది పాలనలలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించడం ద్వారా మండల వ్యాప్తంగా గ్రామాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు విశేష స్పందన వస్తుందని వారు తెలియజేశారు. రాంపల్లి గ్రామం నందు ఆదివారం రోజు జరగవలసిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఈనెల 20వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని, ఆదివారం రోజున గుత్తి ఎర్రగుడి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఆదివారం సాయంత్రం నిర్వహించు ఈ కార్యక్రమానికి పత్తికొండ శాసనసభ్యులు హాజరవుతారని,కావున మండల పరిధిలోని గల తెలుగుదేశం పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధ్యక్ష ఉపాధ్యక్షులు తిరుపాల్ నాయుడు,వెంకట్రాముడు చౌదరిలు పిలుపునిచ్చారు

# అమలాపురం గ్రామంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటన

## ఘనంగా స్వాగతం పలికిన అమలాపురం గ్రామస్తులు

అనకాపల్లి,హోం మంత్రి వంగలపూడి అనిత శనివారం నాడు నక్కపల్లి మండలం అమలాపురం గ్రామంలో? పర్యటించారు. మంత్రికి మహిళలు అడుగడుగున హారతులతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో కనకమహాలక్ష్మి అమ్మవారిని మంత్రి దర్శించుకున్నారు. అమలాపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఆర్ అండ్ బి (10 లక్షల నిధులతో) కల్వర్టుకు శంకుస్థాపన చేసారు. గ్రామస్తులతో ముఖా-ముఖీలో పాల్గొన్నారు. ప్రజల యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారు. నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు. గత ప్రభుత్వంలో ఫించను 1000 రూపాయలు పెంచడానికి ఐదు సంవత్సరాలు సమయం పెట్టింది. ఇప్పుడు ఎన్డియే ప్రభుత్వంలో ఒకసారే 1000 రూపాయలు పెంచాము ఎంతమంది పిల్లలు ఉన్నా,తల్లికి వందనం ఇచ్చాం. ఇప్పటికే రెండు గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. అమలాపురం గ్రామంలో రోడ్లు,డ్రైనేజీలు మేము వేసినవేనని అన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోండి.

## కొల్హాపూర్ మహాలక్ష్మిని దర్శించుకున్న పీఠాధిపతులు

### -మృత్తిక బృందావనం పునః ప్రతిష్ఠాపన




మంత్రాలయం, జూలై 12(శ్రీచక్ర) : మహారాష్ట్రలోని కొల్హాపూర్ లో శ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారిని మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు శనివారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మృత్తిక బృందావనాన్ని పునః ప్రతిష్టాపన కార్యక్రమాన్ని చేశారు. కొల్హాపూర్ శ్రీ మఠంలో ముందుగా సీతారామ, లక్ష్మన విగ్రహాలను ప్రతిష్టాపన చేశారు.అశేష భక్తుల నడుమ శ్రీ రాఘవేంద్ర స్వామి మృత్తిక బృందావనాన్నికి సంప్రోక్షణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తప్తముద్ర ధారణ చేసి ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

## చెత్త ఎక్కడపడితే అక్కడ వెయ్యకూడదు...







వెల్దుర్తి జులై 12 (శ్రీచక్ర): పట్టణంలోని ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని జిల్లా పంచాయతీ అధికారి జి భాస్కర్ తెలిపారు. శనివారం వెల్దుర్తి పట్టణాన్ని సందర్శించిన ఆయన చెత్త సేకరణలో భాగంగా ప్రజలు తడి చెత్త పొడి చెత్త నురిక్షాలోగాని,ట్రాక్టర్ చెత్తనుతీసుకువెళ్లేందుకు వచ్చినప్పుడు మాత్రమే వెయ్యాలన్నారు. పట్టణంలోని నాలుగో వార్డులో ప్రజలతో మాట్లాడారు. వెల్దుర్తి పట్టణంలోని 10,3 మరియు 4 వార్డ్ లలో సందర్శించి గ్రామం లోని ప్రజలతో మాట్లాడారు, ప్రతి ఒక్కరు చెత్తను ఎక్కడపడితే అక్కడ వెయ్యకుండా రిక్షాలు మరియు ట్రాక్టర్ లో వెయ్యాలి అని సూచించారు, గ్రామంలోని పార్వతయ్య వంక దగ్గర ఉన్న సంపు ని సందర్శించి పరిశీలించి గ్రామంలో నీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో మరియు పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు, ఆ తర్వాత నక్కల తిప్ప దగ్గర ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు వర్మ కంపోస్ట్ తయారీ మరియు విక్రయాల గురించి అడిగారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రవి కిషోర్ సార్ మరియు పంచాయతీ కార్యదర్శి కె లక్ష్మీనాథ్ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యుత్ సమయాల్లో మార్పు

### -విద్యుత్ ఏఇ గోవిందు

మంత్రాలయం, జూలై 12, (శ్రీచక్ర) : ఈ నెల 12 నుంచి 17వ తేదీ వరకు మంత్రాలయం మండలంలో రైతులకు ఇస్తున్న 9 గంటల విద్యుత్ పగటి వేళ సమయాల్లో మార్పులు చేస్తున్నట్లు విద్యుత్ ఏఈ గోవిందు తెలిపారు. శనివారం ఆయన మంత్రాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, 220 కేవీ ఏపీ కార్బైడ్ నుంచి 132 కేవీ విద్యుత్ ఫీడర్లో మరమ్మతుల దృష్ట్యా వ్యవసాయానికి విద్యుత్ సరఫరా వేళలో మార్పులు చేస్తున్నామనీ, ఈ విషయాన్ని మండల రైతులు గమనించి సహకరించాలని తెలిపారు.మంత్రాలయం మండల ప్రజలు గమనించి సహకరించాలని ఏఈ గోవిందు తెలిపారు.



## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### నగరపాలక కమిషనర్ కమిషనర్ పి.విశ్వనాథ్




కర్నూలు, జూలై 12 (శ్రీచక్ర): నగరంలో వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, 5వ శానిటేషన్ డివిజన్ కార్యాలయం, గడియారం ఆసుపత్రి, పాత తుంగభద్ర పంప్ హౌస్, వాహనాల మరమ్మత్తుల షెడ్, గార్గేయపురం డంప్ యార్డులో బయోమైనింగ్, శునకాల సంతాన నియంత్రణ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయా పనులను ఏయే దశలో ఉన్నాయని, వాటి పురోగతిపై ఆరా తీశారు. పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు త్వరితగతిన తీసుకోవాలని, అభివృద్ధి పనుల్లో జాప్యం తగదని సూచించారు. పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గడియారం ఆసుపత్రి ఆధునికీకరణ పనులు, బయో మైనింగ్, శునకాల సంతాన నియంత్రణ ఆపరేషన్లు మరింత వేగవంతం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రాత్రి బస (పల్లె నిద్ర) కార్యక్రమాలు నిర్వహిస్తున్న కర్నూలు పోలీసులు




కర్నూలు, జూలై 12 (శ్రీచక్ర): జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలలో జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు 6 గ్రామాలలో రాత్రి బస ( పల్లె నిద్ర) కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామస్తులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. ఎమ్మిగనూరు రూరల్ సీఐ మదుసూదన్ రావ్ ఆధ్వర్యంలో పల్లె నిద్ర చేపట్టారు.ఈ కార్యక్రమంలో సీఐ మాట్లాడుతా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాల జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మకూడదని, మహిళలు, బాలబాలికల పై జరిగే నేరాల గురించి , సైబర్ మోసాల బారిన పడకూడదని, అపరిచితుల కాల్స్ మరియు లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని, రోడ్డు ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన చేస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన చేస్తున్నారు. ద్విచక్ర వాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అవగాహన కల్పిస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో మీ పై మీ కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకుని రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన చేస్తున్నారు. గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకునే భాద్యత పోలీసు అధికారులకు ఉంటుందని, అందుకోసం గ్రామాలలోని ప్రజలు తమ వంతు భాద్యతగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గ్రామాలలోని యువత, ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలియజేస్తున్నారు. అదేవిధంగా యువత చెడు వ్యాసనాలకు లోను కాకుండా కుటుంబాలకు తోడుగా ఉండాలని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమాలలో పోలీసు అధికారులు, గ్రామాలలోని ప్రజలు యువత, తదితరులు పాల్గొన్నారు.

## తుంగభద్ర నదిలో కర్నాటక భక్తులు ముగ్గురు గల్లంతు

### -ముమ్మరంగా గాలింపు చర్యలు


మంత్రాలయం,జూలై 12, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం తుంగభద్ర నది లో కర్నాటక యువ భక్తులు ముగ్గురు గల్లంతైన సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు, కర్నాటక రాష్ట్రం హాసన్ చెందిన రంగనాథ్ ,నారాయణ ,దర్శన్ , హేమంత్ , సచిన్ , ప్రమోద్ , అజిత్ అనే ఏడు మంది స్నేహితులు కలిసి శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థం మంత్రాలయం వచ్చారు. అయితే నదిలో పుణ్య స్నానాలు చేసేందుకు నిండుగా ప్రవహిస్తున్న తుంగభద్ర నదిలోకి వెళ్ళారు. నదిలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు అజిత్ (19),సచిన్ (19),ప్రమోద్ (19),అనే యువకులు నదిలో పడి గల్లంతు అయ్యారు. విషయం తెలుసుకున్న శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు, సీఐ రామాంజులు, ఎస్సై శివాంజల్,గోనెగండ్ల సీఐ నందవరం ఎస్సై కేశవ్ , సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం గజ ఈతగాళ్ళతో నదిలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. చీకటి పడ్డా యువకుల ఆచూకీ దొరకలేదు.



## నేడు ఎమ్మెల్యే కెఈ ఎర్రగుడికి రాక..!



తుగ్గలి, జులై 12 (శ్రీచక్ర): నేడు ఆదివారం సాయంకాలం 4గంటలకు ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు మండలంలోని జీ.ఎర్రగుడి గ్రామానికి వస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రాంపల్లి తిరుపాల్ నాయుడు శనివారం పాత్రికేయులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిలోపు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు పాల్గొనేందుకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. తద్వారా మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## టీడీపీని వదిలి వెళ్లే ప్రసక్తే లేదు.!!

### డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి.



డోన్:జులై 13.(శ్రీచక్ర)టీడీపీని వీడుతున్నట్లు వస్తున్న వార్తలపై డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి స్పందించారు.ఇటీవల జరిగిన మహానాడుకు అనారోగ్య కారణాలతో వెళ్లలేదు.ఆ విషయాన్ని టీడీపీ కేంద్ర కార్యాలయానికి చెప్పావారుఅంగీకరించారు.మంత్రి పదవి రాలేదని పార్టీ మారుతున్నాననే ప్రచారాలు ఊహాగానాలు మాత్రమే.టీడీపీని వదిలి వెళ్లే ప్రసక్తే లేదు.మరో 30 ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుంది అని కోట్ల స్పష్టం చేశారు.

## ఆర్డీటి 'ఎఫ్సీఆర్ఏ' సేవలను కొనసాగించండి




తుగ్గలి, జులై12 (శ్రీచక్ర)ఆర్డీటి (రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్) పేద ప్రజల అభ్యున్నతి కోసం కొనసాగించేందుకు వీలుగా ఎఫ్సీఆర్ఏ సేవలను గతంలోలాగే ఇప్పుడు కూడా యధావిధిగా కొనసాగించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ నారాయణకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గిడ్డయ్య సమక్షంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రామచంద్రయ్య, ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ నబిరసూల్, ఆ పార్టీ జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ రోళ్ళపాడు పసెద్దుల వెంకటేష్ శనివారం పత్తికొండ పట్టణంలో నిర్వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 14వ నియోజకవర్గ ఈకార్యక్రమంలో పత్తికొండ తుగ్గలి మండలాలకు చెందిన సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ రాజా సాహెబ్, సయ్యద్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవసారి సిపిఐ మండల కార్యదర్శిగా సుల్తాన్

### సహాయ మండల కార్యదర్శిలుగా హనుమేష్, సూరారెడ్డి..

తుగ్గలి, జులై12 (శ్రీచక్ర) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శిగా రెండవసారి కామ్రేడ్ సయ్యద్ సుల్తాన్ అలాగే సహాయ మండల కార్యదర్శిలుగా మొదటిసారి ఎద్దులదొడ్డి గ్రామానికి చెందిన కామ్రేడ్ హనుమేష్, ఆర్ఎస్ పెండేకల్ గ్రామానికి చెందిన కామ్రేడ్ సూరారెడ్డి మండల కమిటీ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం పత్తికొండ పట్టణంలో నిర్వహించిన సిపిఐ 14వ నియోజకవర్గ మహాసభల సందర్భం గా ఆ పార్టీ నేతలు నిర్వహించిన సమావేశంలో వీరిని కార్యకర్తలు ఏకగ్రీవం గా ఎన్నుకోవడంతో వారికి పలువురు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఏకగ్రీవం గా ఎన్నుకున్నం దుకు ఆ పార్టీ నేతలకు కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.



# కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు తెలియజేద్దాం

**చేయవలసిన పనులపై ప్రత్యేక ద్రుష్టి సారిస్తా**

**మీడియా సమావేశంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**



వరదయ్యపాలెం,జూలై 12(శ్రీచక్ర):యానాదివెట్టుగ్రామం లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చేలా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలంటూ సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు.ప్రభుత్వం చేసే ప్రతి మంచి పనికి ప్రజల మద్దతు లభించాలని,నిస్వార్థంగా సేవలందించే నాయకులు, కార్యకర్తలు ప్రజల మనసు గెలవాలని కోరారు."ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య, విద్య, రైతు, మహిళల సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి. ప్రజల మద్దతు మనకు దక్కాలంటే, వారికి ప్రస్తుత పరిస్థితి చెప్పాలి," అని అన్నారు.ఇప్పటి వరకు అభివృద్ధి నోచుకోని గ్రామాలు, పల్లెల్లోకి ఈసారి అభివృద్ధి చొచ్చుకువచ్చిందని,దీనిని ప్రతి గృహానికి చేర్చడమే మన బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం శ్రేయస్సు కోరే ప్రతి నాయకుడు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగించేందుకు మరింత చురుగ్గా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు, బీజేపీ మండల అధ్యక్షుడు ఢిల్లీ ప్రకాష్, జనసేన మండల అధ్యక్షుడు చిరంజీవి యాదవ్,జనసేన ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి తడ శ్రీను,తదితర స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సంత్ కబీర్ అవార్డు గ్రహీతకు సత్కారం.



వెంకటగిరి,జూలై12(శ్రీచక్ర): చేనేత కళాకారుడుకి సంత్ కబీర్ అవార్డు,లక్క శ్రీనివాసులు ఆగస్టు ఏడో తారీఖున ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోబోతున్నారు.ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం రాష్ట్ర ప్రతినిధులు వై ఈశ్వరరావు,పి వెంకటేష్,జి శేషగిరి,లక్క శ్రీనివాసులుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.గతంలో కూడా లక్క శ్రీనివాసులు నేషనల్ అవార్డు అందుకున్నారు.

# మాట తీరు మార్చుకో నానీ

**మాజీ మంత్రి పేర్ని నాని వ్యాఖ్యలపై మంత్రి సుభాష్ ఫైర్**

రామచంద్రపురం, జూలై 12(శ్రీచక్ర)నోరు ఉంది కదా అని నీఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కుదరదని ఇప్పటికైనా మాట తీరు మార్చుకోవాలని మాజీ మంత్రి పేర్ని నాని పై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఫైర్ అయ్యారు. ఈ మేరకు శనివారం ఆయనక్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి సుభాష్ మాజి మంత్రి పేర్ని నాని వైసీపీ నాయకుల పై ఫైర్ అయ్యారు. వైసిపి కార్యక్రమంలో పేర్ని నాని మంత్రి లోకేష్ ను సంబోధించిన తీరును మంత్రి సుభాష్ ఈసంధర్బంగా తప్పుపట్టారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రపరపా నడికేస్తానని చేసిన వ్యాఖ్యలను సమర్ధించిన నువ్వు అసభ్య పదజాలంతో హింసను ప్రోత్సహిస్తే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు.కుక్కలకు పిహెచ్డి చేయడంలో నువ్వే దిట్టా అంటూ మంత్రి సుభాష్ పేర్ని నాని పై సెటార్ వేశారు.మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రిని తల్లిని చెల్లిని చిన్నాన్న వాడుకుని ఒక్క ఛాన్స్ అంటూ రాజకీయాలకు వచ్చాడని ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ ఒక్క ఛాన్స్ తో ఇంటికి పంపించారని అన్నారు. సంక్షేమం అభివృద్ధి జరుగుతుంటే వైసీపీ వాళ్లు మోసం గ్యారంటీ అంటూ పిచ్చి కార్యక్రమాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.టిడిపి కార్యకర్తలు కొడాలి నాని కి చీరలు జాకెట్లు ఇస్తామని ప్రస్తావించారు. అటువంటి ప్రస్తావన పెట్టొద్దని చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్ లు హిందూ సాంప్రదాయం ప్రకారం చీరకు జాకెట్ కు అత్యంత విలువిస్తారు. మనం ఉన్న విలువను తీసినట్టు వద్దు కొడాలి నాని కీ అండర్ వేరు బనియన్ కరెక్ట్ ఎప్పటికైనా కొడాలి నానిని బనీలు డ్రాయర్లతో నిలబెట్టే రోజు వస్తుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డికి ఒక్క ఛాన్స్ అన్నారు ఒక్క ఛాన్స్ఇచ్చారు.వచ్చినదాన్ని నిలబెట్టుకోలేకపోయారు. చేతగాని పరిపాలన చేసి రాష్ట్ర ప్రజల ఆగ్రహకి గురై 11 సీట్లు పరిమితం చేసినా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఇంకా జ్ఞానోదయం కలగలేదని మంత్రి సుభాష్ అన్నారు.



# గొల్లపాలెంలో కూటమి శ్రేణులు సుపరిపాలనపై ప్రచారం



కాజులూరు, జూలై 12( శ్రీచక్ర)సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గొల్లపాలెం గ్రామంలో ఇంటింటికి తిరిగి సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాల్ని పలువురు కూటమి పార్టీలకు చెందిన శ్రేణులు ప్రజలకు తెలియజేశారు. ఈ మేరకు శనివారం కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి కాలనీ, తోట త్రిమూర్తులు కాలనీ, శ లపాక వెళ్లే రహదారిలో ఉన్న ఎస్సీ కాలనీ లలో ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి వాసంశెట్టి సుభాష్ , ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం ఫౌండేషన్ ద్వారా చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .కార్యక్రమంలో కూటమి నాయకులు టిడిపి సీనియర్ నాయకులు గుబ్బల యేసురాజు, తోట కృష్ణ , కోకా హరి, వడ్డిశీను , క్లస్టర్ ఇంచార్జ్ పలివేల రాజు, వడ్డాది ధరణి, కొప్పుశెట్టి లక్ష్మీనారాయణ, బొమ్మిడి సోమాలమ్మ, బుంగా నాగేశ్వరరావు, మాతా నాగరాజు, రెడ్డి వెంకటేశ్వర్లు, వడ్డి శ్రీను, ముర్రి నాగార్జున, పితాని శివ, పంపన కృష్ణ, యేసు, వాసు, పితాని వీరబాబు, తాతీలు, చంటి, ఆ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్న సినీ హీరో సంపూర్ణేష్ బాబు.

బ్రహ్మంగారిమఠం జూలై 12, భూత భవిష్యత్తు వర్ధమాన కాలజ్ఞానం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని సినిమా హీరో సంపూర్ణేష్ బాబు శనివారం దర్శించుకున్నారు. బ్రహ్మంగారిమఠం వచ్చిన ఆయన స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయానికి రాగా దేవాలయ పిట్ పర్సన్ శంకర్ బాలాజీ ,మేనేజర్ ఈశ్వరయ్య చారి లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనం చేపించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు బ్రహ్మంగారి పుస్తకాలతో పాటు బ్రహ్మంగారి శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం దివంగత పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారి ప్రథమ పుత్రుడు వెంకటాద్రి స్వామిని మఠాధిపతి నివాసంలో కలిశారు .ఈ సందర్భంగా సినిమా హీరో సంపూర్ణేష్ బాబుకు బ్రహ్మంగారి చరిత్ర గూర్చి ఆయన వివరించారు. ఆ తర్వాత దృశ్యాలతో సన్మానించి స్వామి వారి పుస్తకాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బందితోపాటు సినిమా హీరోతోపాటు వచ్చిన సినీ నటులు తదితరులు పాల్గొన్నారు. సంపూర్ణేష్ బాబును చూడటానికి స్థానికంగా ఉన్న ప్రజలు భక్తులు ఎగ బడ్డారు

# ప్రైవేటు విద్యాసంస్థల అధ్యక్షులుగా కిషోర్ ఏకగ్రీవం

## కాజులూరు ప్రైవేట్ విద్యాసంస్థల నూతన కార్యవర్గం ఎన్నిక

కాజులూరు, జూలై 12( శ్రీచక్ర)కాజులూరు మండల పరిధిలోగల ప్రైవేటు విద్యాసంస్థల నూతన అధ్యక్షులుగా కాజులూరు వినాయక ఈఎం హైస్కూల్ కి చెందిన తిరగాటి కిషోర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం గొల్లపాలెంలో పిఎస్ఎన్ మూర్తి స్కూల్ నందు మండల స్థాయి పాఠశాలల యాజమాన్యాలు సర్వసభ్య సమావేశం నిర్వహించారు.తొలుత కార్యక్రమంలో భాగంగా నూతన విద్యా సంవత్సరం 2025-26 లో ఏ రకంగా జరుపుకోవాలి, ప్రభుత్వం విడుదల చేసే జిఓ లకు ఏరకంగా స్పందించి వాటికి అనుగుణంగా పాఠశాల లను ముందుకు ఏరకంగా నడుపుకోవాలో అనే తదితర విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఇందులో భాగంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా నియమించుకున్నారు. ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం. నూతనంగా ఎన్నుకున్న మండల విద్యాసంస్థల నూతన కార్యవర్గంలో చైర్మన్ గా గొల్లపాలెం సెయింట్ జేవియర్స్ స్కూలుకి చెందిన టి. స్టీఫెన్ బాబు, అధ్యక్షులు గా కాజులూరు వినాయక ఈఎం స్కూలుకు చెందిన తిరగాటి కిషోర్,కార్యదర్శిగా



గొల్లపాలెం శ్రీ నవోదయ ఈఎం స్కూల్ కి చెందిన డి.వి.వి.ఎస్.ఎన్. మూర్తి,కోశాధికారిగా కుయ్యేరు సాయి విద్యానికేతన్ స్కూల్, కి చెందిన ఎన్ సూరిబాబు,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన సభ్యులు పిఎస్ఎన్ మూర్తి కళాశాలకు చెందిన పామర్తి ఆనందరాయుడు ఈసంధర్బంగా నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఇదిలా ఉండగా గత సంవత్సరం నవంబరు 26వ తేదీన ఏకగ్రీవంగా ఎన్నుకున్న కార్యవర్గం సంవత్సరం కాలం పాటు కొనసాగాల్సి ఉండగా పూర్తికాకుండానే శనివారం జరిగిన సమావేశంలో సంవత్సరం పాటు కొనసాగే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం విశేషం.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా..

**సత్యవేడు రూపురేఖలు మారుస్తా కూటమి ప్రభుత్వం పాలన...**

**ప్రతి కుటుంబానికి పండుగ రాష్ట్రం కోసం కష్టపడుతున్న చంద్రబాబుకు అండగా ఉందాం: ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

వరదయ్యపాలెం,జూలై 12(శ్రీచక్ర):యానాదివెట్టు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు ఘన స్వాగతం లభించింది.ఇంటింటా సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ దేశంలోనే 200 పింఛన్లను 4000 వేలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కిందని అన్నారు.ప్రతిపక్ష నాయకులు ఎంత అసత్య ప్రచారం చేసినా ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి బిడ్డకు తల్లికి వందనం ఇచ్చి అందరి కుటుంబాలలో ఆనందం నింపారని అన్నారు.కేంద్రం లో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం లో ప్రధాని మోదీ,రాష్ట్రము లో ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో కలసి కట్టుగా,రాష్ట్ర అభివృద్ధి కి కంకణబద్దులై ఉన్నారని ఉన్నారని అన్నారు.సత్యవేడు నియోజవర్గంలో రోడ్లు కాజ్వేల ఆధునికీకరణకు 30కోట్లు మంజూరు చేశానని అన్నారు . పక్షవాత రోగులు కిడ్నీ రోగులకు సైతం 10 వేలు నుంచి 15 వేలు సాయం అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని అన్నారు.గోవర్ధనపురంలో వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వానికి నివేదించామని వరదయ్య పాలెంలో డ్రైనేజీ వ్యవస్థ కోసం 40 లక్షలు తుడా నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.పేదరిక నిర్మూలన కోసం పి 4 కింద 12750 పేద కుటుంబాల్ని దత్తత తీసుకుని




వారి ఆర్థిక ప్రగతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రాష్ట్రంలో నిధుల సమస్య ఉన్నప్పటికీ పోలవరం,అమరావతి రాజధాని ప్రగతితో పాటు రాష్ట్రంలో రోడ్లు,అబివృద్ధి,సంక్షేమ పథకాలును దశల వారీగా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వంకి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని కోరారు.అన్ని శాఖల్లో అభివృద్ధి పథకాలకు నిధులు మంజూరు చేస్తున్న కూటమి ప్రభుత్వం చేస్తున్న అబివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సుపరిపాలనతో ముందడుగు కార్యక్రమం ద్వారా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు.దశల వారీగా నియోజకవర్గనీలో రోడ్లు వంతెనలు అనివృద్ధికి నిధులు మంజూరు చేసి సత్యవేడు రూపురేఖలను మార్చి ప్రజల రుణం తీర్చుకుంటాన్నని అన్నారు.యానాదివెట్టు గ్రామంలో పక్షవాతంతో బాధపడుతున్న గుజ్జల పూడి రాణి ని పరామర్శించడం జరిగింది .అనంతరం వెంగారెడ్డికండ్రిగలో టీడీపీ నాయకుడు కోటేశ్వర రావు తమ్ముడి కుమార్తె వివాహ వేడుకలో వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డీవీఎంసీ మెంబర్ గుత్తి త్యాగరాజు ,బీజేపీ మండల అధ్యక్షుడు దిలీప్ రాయల్, జనసేన చిత్తూరు జిల్లా సంయుక్త కార్యదర్శి తడ శ్రీనివాసులు ,మండల అధ్యక్షుడు చిరంజీవి,మురళి నాయుడు,పుట్టయ్య, నాయకురాలు ఆర్ భాను,శేఖర్,ఉదయకుమార్ నాయుడు,జశ్వంత్,సూర్య, ప్రమీ లమ్మ, మునిరత్నమ్మ ,మురళీ నాయుడు, జి డి నాయుడు, పెద్ద పాండూరు ఆయకట్టు ప్రెసిడెంట్ సురేశ్ రెడ్డి,విజయ్,రామాంజులు, తిరుమల,కడివేటు కిషోర్, శంఖునాదం, అమర,మహేష్ ,పృధ్వీ తదితరులు పాల్గొన్నారు.

# గోవిందపల్లి పాలెంలో ఇంటింటికి టీడీపీ పార్టీ ప్రచారం



కోట జూలై 12 (శ్రీ చక్ర) : కోట మండలం కొత్తపట్నం పంచాయతీ పెద్ద గోవిందపల్లి గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు " కోట మండలం తెలుగు యువత అధ్యక్షులు చల్లా.సురేష్ కొత్తపట్నం నీటి సంఘం అధ్యక్షులు కొమారి శివకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ ప్రచారం నిర్వహించడం జరిగింది.కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమము మొదలు పెట్టింది. గౌరవనీయులైన ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఐటీ,విద్యాశాఖ మంత్రివర్యులు "యువ దళపతి "నారా లోకేష్ బాబు "సుపరిపాలనకు తొలి అడుగు "ప్రతి గడపకి మీ ప్రభుత్వం "కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా మన గూడూరు శాసన సభ్యులు గౌరవనీయులైన పాశం సునీల్ కుమార్ అదేశాల మేరకు కోట మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి,టీడీపి సీనియర్ నాయుకులు చిల్లకూరు దశరథ రామిరెడ్డి గారి సూచనలతో శనివారం కోట మండలం కొత్తపట్నం పంచాయతీ లోని పెద్ద గోవిందపల్లి గ్రామంలో కోట మండలం తెలుగు యువత అధ్యక్షులు చల్లా సురేష్,కొత్తపట్నం నీటి సంఘం అధ్యక్షులు కోమారి శివకృష్ణ గారికి ఆధ్వర్యంలో "సుపరి పాలనకు తొలి అడుగు "కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించే సూపర్ 6 సంక్షేమ పథకాలు గురించి వివరించారు.ప్రతి కుటుంబంలో ఎవరికైనా అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందక పోతే తన దృష్టి కి తీసుకుని వస్తే పరిష్కారం చూపుతానని ప్రతి ఇంటికి వెళ్లి తెలియచేసారు.ఈ కార్యక్రమంలో చల్లా సురేష్,కోమారి శివకృష్ణ ,రాయపు సుమన్ కుమార్, కోమారి శివకృష్ణ , షేక్ మస్తాన్ ,ఉమ్మడి రాజా,అట్ల మురళి, ఇంగిలాల వెంకట కృష్ణయ్య,దామరపు మురళి,నవకోటి అంకబాబు,వాకాటి పాల్గుణ ,నాసిన ప్రభాకర్, షేక్ ఖాదర్ బాషా,తాత వెంకటయ్య,కావలి బాలయ్య,ఎంబేటీ వరప్రసాద్,టీడీపి అభిమానులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# రచ్చగా మారుతున్న మామిడి ధర



తిరుపతి, జూలై 12, మామిడి ధర.. ఇప్పుడు రచ్చగా మారింది. ఏపీలో రాజకీయాన్ని రంజుగా మార్చింది. మద్దతు ధర అందకపోవడంతో రోడ్డెక్కిన రైతాంగం సమస్య రాజకీయ రంగు పులుముకుంది. ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది మామిడి ధర పతనానికి అసలు కారణమేంటి. మామిడి రైతుకు ఎందుకింత కష్టం వచ్చిందన్న దానికంటే మ్యాంగో ఫైట్ చేస్తున్న పొలిటికల్ పార్టీలదే పెద్ద సమస్యగా మారింది. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు ఉన్నట్లే? చిత్తూరు జిల్లాలో మామిడి రైతాంగం కష్టాలకు బోలెడన్ని కారణాలు ఉన్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా మామిడి ధరలు పతనం కావడంతో కంటతడి పెడుతున్న రైతాంగం పండిన పంటను అమ్ముకోవడానికి నానా అగచాట్లు పడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గణనీయంగా పెరిగిన సాగు విస్తీర్ణంతో పాటు ఈ ఏడాది దిగుబడి అమాంతంగా పెరగడంతో మామిడి కొనేవారు కరువయ్యారు. దీంతో మద్దతు ధర కోసం రోడ్డెక్కిన రైతాంగం సమస్య రాజకీయ అస్త్రంగా మారింది. అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోగా రైతుకు మాత్రం తీపి పంట చేదుగానే మిగిలిపోయింది. అసలు ఈ ఏడాది ఎందుకు మామిడి రైత కు ఎప్పుడూ లేనంత కష్టం వచ్చిందన్న విషయాలను ఆరా తీస్తే అనేక కారణాలు వెలుగు చూస్తున్నాయి.చిత్తూరు జిల్లాలో మామిడి సాగు విస్తీర్ణం, దిగుబడిపై ఉద్యానవన శాఖ ఇస్తున్న లెక్కలను పరిశీలిస్తే కారణాలు అనేకం ఉన్నట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో 56 వేల హెక్టార్లలో మామిడి సాగు జరగా ఈ ఏడాది దిగుబడి 8.40 లక్షల టన్నుల మామిడి దిగుబడి జరిగింది. గతేడాది 56 వేల హెక్టార్ల లోనే మామిడి సాగు ఉండగా దిగుబడి మాత్రం దాదాపు 3.35 లక్షల టన్నులు దిగుబడి వచ్చింది. అంటే గతేడాది హెక్టార్‌కు 6 టన్నుల మామిడి దిగుబడి రాగా, ఈ ఏడాది హెక్టారు కు 15 టన్నుల మామిడి దిగుబడి అయింది. రైతు ఊహించనంత దిగుబడి రావడానికి వాతావరణ పరిస్థితులు కూడా ఏడాది అనుకూలించాయి. మరోవైపు ఏప్రిల్ మే వరకు వర్షాలు రావడంతో మామిడి సైజు విపరీతంగా పెరిగింది. మామూలుగా 350 నుంచి 400 గ్రాముల బరువు తో దిగుబడి వచ్చే మామిడి ఈ ఏడాది 700 నుంచి 750 గ్రాముల వరకు కాయ సైజు పెరిగింది. దీంతో హెక్టారుకు రెండింతల నుంచి మూడింతల దాకా దిగుబడి పెరిగింది.ఇక మామిడి ధర విషయంలోనూ గతేడాదికి ఏడాది ధరకు ఎంతో వ్యత్యాసం ఉంది. గతేడాది టన్ను తోతాపూరి మామిడి రకం రూ. 22 నుంచి 26 వేల దాకా రైతులకు లభించింది. అయితే ఈ ఏడాది టన్ను ధర రూ. 10 వేలు కూడా అందరి పరిస్థితి నెలకొంది. పల్ప్ పరిశ్రమలు టన్నుకు రూ. 6 వేల దాకా ఇస్తుంటే ప్రభుత్వం ప్రోత్సాహక ధరగా టన్నుకు రూ.4 వేలు చెల్లిస్తోంది. ఈ లెక్కన టన్ను తోతాపూరి మామిడి కి రూ. 10 వేలు ధర దక్కుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే చిత్తూరు జిల్లాలో మార్కెట్ యార్డ్‌ల వద్ద ర్యాంప్‌లు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్న వ్యాపారులు టన్ను ధర రూ.3 వేలకు మించి ఇవ్వక పోవడంతో రైతుకు గిట్టుబాటు ధర అందడం లేదు. మరోవైపు పల్ప్ యాజమాన్యాలు టన్ను మామిడికి రూ. 8 వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించగా.. నష్టాలను సాకుగా చూపి టన్ను కు రూ.6 వేలు ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. అయితే రేటు కూడా ఇచ్చి కొనుగోలు చేయని పల్ప్ యాజమాన్యాల తీరు రైతులకు సంకటంగా మారింది. మరోవైపు ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహక ధర కూడా రైతుల ఖాతాలకు చేరకపోవడంతో రైతుకు మద్దతు ధర గాలిలో దీపంగా మారింది.ఇక మరో కారణం రాష్ట్రంలో అన్నిచోట్ల ఒకేసారి మామిడి సీజన్ ప్రారంభం కావడం. గతేడాది ముందుగా కృష్ణ ఆ తరువాత ఇతర జిల్లాల నుంచి మామిడి దిగుబడి రాగా ఈ ఏడాది అంతటా ఒకేసారి మామిడి రైతు చేతికి అందింది. ఇక ఈ ఏడాది మామిడి గుజ్జు తయారీ పరిశ్రమలపైనా అనేక విమర్శలు రాగా మామిడి రైతుకు సరైన ధర లభించక పోవడానికి పల్ప్ యూనిట్ యాజమాన్యాలు కూడా ఒక కారణంగా భావిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 44 పల్ప్ ప్రాసెస్ యూనిట్లు ఉండగా ఈ ఏడాది 39 యూనిట్లు మాత్రమే మామిడి గుజ్జు తయారీ చేశాయి. గతేడాది పల్ప్ పరిశ్రమల్లో తయారైన మామిడి గుజ్జు ఎక్స్పోర్ట్ కాకపోవడంతో పెద్ద ఎత్తున నిల్వలు ఉండడం కూడా ఒక కారణం అయ్యింది. రూ. కోట్ల విలువచేసే పల్ప్ పరిశ్రమంలోనే ఉండిపోవడంతో ఈ ఏడాది ప్రాసెస్ చేయడానికి ముందుకు రాని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రతి ఏటా మే 20 తరువాత పల్ప్ యూనిట్లు ప్రాసెసింగ్ ప్రారంభిస్తుండగా ఈ ఏడాది మాత్రం అందుకు భిన్నంగా జూన్ 7 న గుజ్జు పరిశ్రమలు తెరుచుకున్నాయి. దీంతో ఒకేసారి మామిడి దిగుబడి రావడం, రైతులు పల్ప్ ఇండస్ట్రీస్ కు మామిడిని విక్రయించేందుకు ప్రయత్నం చేయడంతో గందరగోళం నెలకొంది. దిగుబడికి తగ్గట్టుగా డిమాండ్ లేకపోవడం కూడా సమస్యగా మారిపోయింది.చిత్తూరు జిల్లాలో ఇప్పటిదాకా 2.42 లక్షల టన్నుల మామిడి పల్ప్ యూనిట్లు కొనుగోలు చేయగా ఇంకా పొలాల్లోనే 1.48 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి ఉండిపోయింది. జిల్లాలో ఈ ఏడాది 5 లక్షల టన్నుల తోతాపురి మామిడి దిగుబడి వచ్చినట్లు అధికార యంత్రాంగం అంచనా వేస్తోంది. మరో రెండు వారాల్లో మామిడి సీజన్ ముగుస్తుండగా.. ఇప్పటికీ పల్ప్ పరిశ్రమల వద్ద అమ్మకానికి మామిడి ట్రాక్టర్లు బారులు తీరిన పరిస్థితి నెలకొంది. మద్దతు ధర ఎందుకు ఇవ్వలేదు, మామిడి కొనుగోలులో జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రతిపక్షం ప్రశ్నిస్తుంటే గతంలో ఎప్పుడూ లేనట్లు మామిడి రైతుకు ప్రోత్సాహక ధర కల్పించిన ప్రభుత్వం తమదని టిడిపి చెబుతోంది. అధికార విపక్షాల మధ్య మ్యాంగో వార్ పీక్స్ కు చేరుకుంటుండగా మద్దతు ధర విషయంలో మాత్రం మామిడి రైతులకు సమస్య గానే మిగిలింది.

# జరా భద్రం...

## నకిలీ విజిలెన్స్ ఆఫీసర్స్...

తిరుపతి, జూలై 12, తిరుపతి జిల్లాలో నకిలీ ఆఫీసర్స్ ముఠా గుట్టు రట్టయింది. విజిలెన్స్ అధికారులమంటూ రంగంలోకి దిగిన ఫేక్ ఆఫీసర్స్.. కరప్షన్ ఆఫీసర్ టార్గెట్‌గా వ్యూహం పన్నారు. నలుగురు ముఠాగా ఏర్పడి రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులను టార్గెట్ చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని ఎంచుకొని కథ నడిపించే ప్రయత్నం చేశారు. ఏలూరుకు చెందిన కాశి విశ్వేశ్వరయ్య, తిరుపతికి చెందిన నరేంద్ర తోపాటు తెలంగాణకు చెందిన సంతోష్, సంశుద్దీన్‌లు ఫేక్ విజిలెన్స్ అధికారులమంటూ ముఠాగా ఏర్పడి దందా కొనసాగించారు. ఇందులో భాగంగానే గాజుల మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే భూపతి అనే వీఆర్ఓను టార్గెట్ చేశారు. వడమాలపేట మండలం ఎస్వీపురం వీఆర్వోగా పనిచేస్తున్న భూపతిని బ్లాక్ మెయిల్ చేశారు. గాజుల మండలంలోని బాలాజీ నగర్‌లో నివాసం ఉంటున్న భూపతి ఇంటికి వచ్చి హడావుడి చేసిన ముఠా రూ.5 లక్షలు డిమాండ్ చేసింది. అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఏసీబీకి రిపోర్టు పంపబోతున్నామని బెదిరించింది. అరెస్ట్ చేస్తున్నామంటూ తుపాకీతో బెదిరించారు.గత నెల 28న ఉదయం 6గంటలకే భూపతి ఇంటికి చేరుకున్న ముఠా.. అతడిపై బెదరింపులకు పాల్పడింది. వచ్చింది అధికారులని నమ్మిన వీఆర్వో భూపతి అరెస్ట్ చేస్తారని భయపడి అడిగినంత డబ్బు ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు. ఇందులో భాగంగానే రూ .5 లక్షలు డిమాండ్ చేసిన గ్యాంగ్‌కు రూ.1.50 లక్షల నగదు ఇచ్చి పంపించాడు. మిగిలిన డబ్బు ఇచ్చేందుకు కొంత సమయం కావాలని కోరాడు. ఆ తర్వాత డబ్బు కోసం ముఠా సభ్యులు పదేపదే ఫోన్లు చేయడంతో భూపతికి అనుమానం వచ్చింది. ఈ మేరకు ఈ నెల 5న గాజులమండ్యం పోలీసులను ఆశ్రయించాడు. భూపతి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు ముఠాపై కన్నేశారు. కదలికలను కనిపెట్టారు. అసలు అధికారులు కాదని ఫేక్ టీంగా గుర్తించి.. తూకివాకం వద్ద నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ 1.26 లక్షల నగదు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# రైళ్లు రాకుండా అడ్డుపడుతున్న ట్రావెల్స్...

విజయవాడ, జూలై 12,స్వప్రయోజనాల కోసం ప్రజా ప్రయోజనాలను ఫణంగా పెట్టడం విజయవాడ రాజకీయానికే చెల్లుతుంది. అన్నీ సిద్ధంగా ఉన్నా వందే భారత్ రైలును మంజూరు చేయకుండా స్థానిక రాజకీయం అడ్డు పడుతోంది. ఏడాదిన్నర క్రితమే వందే భారత్ ర్యాక్ మెయింటెయినెన్స్ డిపో సిద్ధమైనా, సాంకేతిక సమస్యలు, రైళ్లు లేకపోవడంతో నిరుపయోగంగా మారింది.స్వప్రయోజనాల ముందు ప్రజల సమస్యలు, అవసరాలు పట్టవని విజయవాడ రాజకీయం రుజువు చేసింది. దేశంలోని అన్ని ప్రధాన నగరాలు తమకు వందే భారత్ రైళ్లను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తుంటే విజయవాడ కేంద్రంగా నడిచే రాజకీయం మాత్రం రైళ్లు రాకుండా అడ్డు పడుతున్నాయి. ఎప్పుడో రావాల్సిన వందే భారత్‌కు ఆటంకాలు సృష్టిస్తున్నాయి.విజయవాడ నుంచి బెంగుళూరుకు డైరెక్ట్ ట్రైన్స్ లేవు. పైనుంచి వచ్చే రైళ్లలో విజయవాడ కోటా పెద్దగా ఉండదు. దీంతో టిక్కెట్లు దక్కడం దాదాపు అసాధ్యం. దీంతో విజయవాడ బెంగుళూరు మధ్య ట్రావెల్స్ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. నిత్యం పెద్ద సంఖ్యలో ట్రావెల్స్ బస్సులు బెంగుళూరుకు నడుస్తుంటాయి. సాయంత్రం ఆరు నుంచి రాత్రి 9 గంటల మధ్యలో విజయవాడ వారధి నుంచి పెద్ద సంఖ్యలో బెంగుళూరుకు ట్రావెల్స్ బస్సులు నడుస్తుంటాయి. 12 -13 గంటల ప్రయాణ సమయమైనా ఈ బస్సుల్లో టిక్కెట్లకు ఎప్పుడు డిమాండ్ ఉంటుంది.విజయవాడ నుంచి బెంగుళూరుకు వందే భారత్ రైలు వస్తే ట్రావెల్స్ వ్యాపారానికి గండి పడుతుంది. ప్రస్తుతం ఉన్న 13-14 గంటల ప్రయాణం 9 గంటలకు తగ్గిపోతుంది. ఇప్పటికే రైళ్ల రాకపోకల షెడ్యూల్‌ను కూడా ఖరారు చేశారు. గత మేలోనే వందే భారత్‌కు పాలనాపరమైన అనుమతులు లభించగా, ట్రైన్ సర్వీస్ జూన్‌లో మొదలు కావాల్సిఉంది. విజయవాడ నుంచి తిరుపతి మీదుగా 9గంటల్లోనే బెంగుళూరు చేరుకునేలా ప్రయాణ సమయాన్ని ఖరారు చేశారు.వందే భారత్‌కు రైల్వే బోర్డు అనుమతించగానే ట్రావెల్స్ వ్యాపారులు రాజకీయ నేతల్ని ఆశ్రయించారు. తమ వ్యాపారాలు దెబ్బతింటాయని ఒత్తిడి చేయడంతో వందే భారత్‌కు అనుమతి రాలేదు. ప్రస్తుతం హైదరాబాద్-విశాఖపట్నం మధ్య విజయవాడ మీదుగా రెండు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి బెంగుళూరుకు మరో సర్వీసును ప్రారంభించేందుకు రైల్వే శాఖ సిద్ధమైంది.ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను విజయవాడలో చేశారు.విజయవాడ నుంచి బెంగుళూరు వందే భారత్ జాప్యం కావడంపై రైల్వే వర్గాల నుంచి విశ్వసనీయ సమాచారం ప్రకారం స్థానిక రాజకీయాలే కారణంగా తెలుస్తోంది. ఈ ఏడాది రైల్వే బడ్జెట్ రూపకల్పన సమయంలో జీఎంతో ఏపీకి చెందిన ఎంపీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డివిజన్ల వారీగా అందరి నుంచి ప్రతిపాదనలు స్వీకరించారు. ఈ క్రమంలో బెంగుళూరుకు డైరెక్ట్ రైళ్ల ఏర్పాటు అంశం కూడా ప్రస్తావనకు రావడంతో దానిని పక్కన పెట్టాల్సిందిగా ప్రజా ప్రతినిధులు సూచించడంతో రైల్వే అధికారులు విస్తుబోయారు.విజయవాడ నుంచి బెంగుళూరు వైపు పరిమిత సంఖ్యలో రైళ్లు ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విజయవాడ నుంచి ప్రస్తుతం యశ్వంతపూర్ రైలు మాత్రమే బెంగుళూరుకు ఉంది. విజయవాడ మీదుగా ప్రయాణించే ఇతర జోన్ల రైళ్లలో డివిజన్ కోటా సీట్లు ఉండవు. దీంతో విజయవాడ నుంచి బెంగుళూరు వెళ్లాలనుకునే సగటు ప్రయాణికులకు సీట్లు దక్కే పరిస్థితి లేదు.దశాబ్దాలుగా విజయవాడ నుంచి బెంగుళూరుకు డైరెక్ట్ ట్రైన్ వేయకపోవడానికి ట్రావెల్స్ రాజకీయమే కారణమని రైల్వే వర్గాలు స్పష్టం చేశారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సుల వ్యాపారాన్ని కాపాడేందుకే ప్రజా ప్రతినిధులు కొత్త రైళ్లను రాకుండా అడ్డుపడుతున్నట్టు తెలుస్తోంది. సుదీర్ఘ ప్రయత్నాలు, రైల్వే అధికారుల చొరవతో కొత్త రైలును తిరుపతి మీదగా బెంగుళూరుకు నడిపేందుకు రైల్వే శాఖ అనుమతించినా మళ్లీ రాజకీయం అడ్డుపడింది.

వందేభారత్ సిరీస్ రైళ్లు మొదలైన తర్వాత విజయవాడ- బెంగుళూరు మధ్య కొత్త రైలును ప్రారంభించాలని స్థానిక ప్రజల నుంచి డిమాండ్ వచ్చింది. తొలి దశలో సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య మొదటి రైలు ప్రారంభమైంది. ఆ తర్వాత విశాఖ నుంచి హైదరాబాద్‌కు మరో వందే భారత్ ప్రారంభించారు. రెండు రైళ్లు ఏకకాలంలో విశాఖపట్నం, సికింద్రాబాద్ నుంచి గమ్య స్థానాలకు బయల్దేరుతున్నాయి.బెంగుళూరుకు వందే భారత్ రైలును నడిపేందుకు రైల్వే అధికారులు కొద్దినెలల క్రితమే ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విజయవాడ నుంచి బెంగుళూరుకు ప్రస్తుతం ప్రయాణ సమయం 12-14 గంటలకు పైగా పడుతోంది. వందే భారత్ రైలు అందుబాటులోకి వస్తే తొమ్మిది గంటల్లోనే గమ్య స్థానాన్ని చేరుకోవచ్చు. దాదాపు మూడు నుంచి ఐదు గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. వందే భారత్ రైలుతో బెంగళూరు వెళ్లే వారితో పాటు తిరుపతి వెళ్లే భక్తులకు కూడా అనువుగా ఉంటుంది. మొత్తం 8 బోగీల్లో 7 ఏసీ చైర్ కార్ బోగీలు, ఒక ఎగ్జిక్యూటివ్ చైర్ కార్‌తో ఈ సర్వీస్ నడుపుతారు. వారంలో మంగ ళవారం మినహా ఆరు రోజులు నడిచేలా షెడ్యూల్ ఖరారు చేశారు.ట్రైన్ నంబర్ 20711 విజయవాడ- బెంగుళూరు వందే భారత్ విజయవాడలో ఉదయం 5.15 బయలుదేరి తెనాలి 5.39కు చేరుతుంది. ఒంగోలు 6.28, నెల్లూరు 7.43, తిరుపతి, 9.45, చిత్తూరు 10.27, కాట్పాడి 11.13, కృష్ణరాజపురం 13.38, ఎస్ఎంవీటీ బెంగళూరు మధ్యాహ్నం 14.15 గంటలకు చేరుతుంది.తిరుగు ప్రయాణంలో అదే రోజు ట్రైన్ నంబర్ 20712 బెంగ ళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు ప్రారంభం అవుతుంది. కృష్ణరాజపురం మధ్యాహ్నం 2.58,కాట్పాడి 5.23, చిత్తూరు సాయంత్రం 5.49, తిరుపతి 6.55, నెల్లూరుకు రాత్రి 8.18, ఒంగోలుకు రాత్రి 9.29, తెనాలి రాత్రి 10.42, విజయవాడ 11.45కు చేరుతుంది. ఇప్పటికే వందే భారత్ రైలు రాకపోకలు మొదలు పెట్టాల్సి ఉన్నా స్థానిక నాయకుల ఒత్తిళ్లతో ర్యాక్స్ విజయవాడ చేరుకోలేదని రైల్వే వర్గాలు చెబుతున్నాయి.విజయవాడ నుంచి ప్రధాన నగరాలకు నేరుగా వందే భారత్ రైళ్లను నడపాలనే ఉద్దేశంతో మూడేళ్ల క్రితమే రైల్వే శాఖ ఏర్పాట్లు ప్రారంభించింది. ఇందులో భాగంగా అప్‌యార్డ్ కాలనీ సమీపంలో పాలఫ్యాక్టరీ వెనుక భాగంలో రూ.140కోట్ల రుపాయల వ్యయంతో వందే భారత్ కోచింగ్ డిపో, ర్యాక్ మెయింటెయినెన్స్ సెంటర్ నిర్మించారు. ఇందులో ఏకకాలంలో మూడు ర్యాక్స్ ( మూడు పూర్తి స్థాయి రైళ్లు) మెయింటెయిన్ చేసేలా డిపోను నిర్మించారు. ఈ డిపో నిర్మాణ సమయంలో సాంకేతిక అంశాలను విజయవాడ డివిజన్ రైల్వే ఉన్నతాధికారులు విస్మరించినట్టు తెలుస్తోంది.మరోవైపు బెంగుళూరుకు రైళ్లను నడపడంలో జాప్యానికి గుంతకల్లు-ధర్మవరం-బెంగుళూరు మార్గంలో రైల్వే విద్యుదీకరణ పనుల్లో జాప్యం జరగడం కారణమని అధికారులు చెబుతున్నారు. గుంతకల్లు, ధర్మవరం సెక్షన్ పనులు ఇప్పటికే పూర్తైనా, ధర్మవరం-బెంగుళూరు సెక్షన్ పనులు పూర్తి కాలేదు. ధర్మవరం-పెనుకొండ మధ్య పనులు సాగుతున్నాయి. 43 కిలోమీటర్ల మార్గాన్ని విద్యుదీకరించడానికి టెండర్లు పూర్తైనా పనులు పూర్తికాలేదు. ఏపీ - కర్ణాటక మధ్య రాకపోకలు వేగంగా జరగడంతో పాటు రాయలసీమ ప్రాంతాలకు ఏపీ రాజధానితో అనుసంధానించవచ్చని చెబుతున్నారు,.విజయవాడ రైల్వే స్టేషన్ పది ప్లాట్‌ఫామ్‌ల నుంచి అప్‌యార్డ్‌లో నిర్మించిన కొత్త కోచింగ్ డిపోకు రైళ్లు చేరుకునేలా కనెక్టివిటీ ఇవ్వడం అధికారులు మరిచారు. ప్రస్తుతం పదో నంబర ప్లాట్‌ఫాంకు వచ్చిన రైళ్లు మాత్రమే కొత్త కోచింగ్ డిపోకు వెళ్లే అవకాశం ఉంది. మిగిలిన తొమ్మిది ప్లాట్‌ఫామ్‌లతో ఈ డిపోకు కనెక్టివిటీ లేనట్టు చెబుతున్నారు.ఇటీవల రైల్వే బోర్డు అధికారుల తనిఖీల్లో ఈ అంశం వెలుగు చూసింది. రూ.140 కోట్లు ఖర్చుతో నిర్మించిన డిపోకు ఇంటర్ లాకింగ్ కనెక్టివిటీ లేకపోవడంపై బాధ్యులైన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. మరోవైపు విజయవాడ నుంచి బెంగుళూరుకు డైలీ సర్వీస్ నడపడానికి రెండు వైపులా ప్రయాణించే రెండు ర్యాక్స్ మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రైల్వే వర్గాలు చెబుతున్నాయి.

## వృధాగా మారిన కోచింగ్ డిపో...

# తాడిపత్రిలో అరటి టిష్యూ కల్చర్ రిసెర్చ్ సెంటర్

అనంతపురం, జూలై 12, అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం తలారి చెరువు సమీపంలో అరటి టిష్యూ కల్చర్ రిసెర్చ్ సెంటర్ ఏర్పాటు కానుంది. ఇందుకోసం అధికారులు భూములను పరిశీలిస్తున్నారు.అనంతపురం జిల్లాలో అరటి ఉత్పత్తి నాణ్యతను పెంచడానికి, తాడిపత్రి ప్రాంతంలో అనుకూలమైన వాతావరణ పరిస్థితులు, సారవంతమైన నేల, అందుబాటులో ఉన్న నీటి వనరులను ఉపయోగించుకుని అరటి టిష్యూ కల్చర్ రిసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు.అరటి పరిశోధన కేంద్రాన్ని స్థాపించడానికి అనువైన భూమిని గుర్తించడానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి తాడిపత్రి మండలం తలారి చెరువు గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఆయనతో పాటు ఃబూఒ (భారతీయ బీజ్ సహకారి సమితి లిమిటెడ్)ప్రతినిధి పరేష్ దేశాయ్, ఆర్అండ్‌డీ ప్రతినిధి జయప్రకాష్‌తోపాటుగా పలువురు అధికారులు ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ ప్రాంతంలో పంట ఉత్పత్తికి అవసరమైన సారవంతమైన నేల, నీటి వనరులు, రవాణా సౌకర్యాల గురించి కలెక్టర్ వినోద్ కుమార్ చెప్పారు.భారతదేశం అంతటా పంట విత్తనాల అభివృద్ధికి తోడ్పడటానికి, అరటి టిష్యూ కల్చర్ పరిశోధనపై ప్రత్యేక దృష్టి సారించడానికి, కేంద్ర ప్రభుత్వం కింద పనిచేసే ఃబూఒ ఆధ్వర్యంలో అరటి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది. అనంతపురం జిల్లాలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిఫార్సు చేస్తూ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడుకు దీని కోసం ప్రతిపాదన పంపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి, కేంద్ర సంస్థ అవసరాలకు అనుగుణంగా అత్యంత అనుకూలమైన ప్రదేశాన్ని గుర్తించడానికి అనంతపురం జిల్లా కలెక్టర్ అనేక ప్రదేశాలను సందర్శించారు. 50 ఎకరాలు కేటాయించడానికి చర్యలు తీసుకుంటున్నట్టుగా కలెక్టర్చెప్పారు.భూమిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. కొన్ని ప్రదేశాల్లో నీరు, విద్యుత్, రోడ్డు అనుసంధానం, నేల, వాతావరణ అనుకూలత వంటి పరిస్థితులను బృందం అంచనా వేసింది. ఈ ప్రాంతంలో అరటిపరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల రైతులకు అధిక నాణ్యత గల, పరిశోధన ఆధారిత మొక్కల రకాలను ఉత్పత్తి చేయె?చ్చని అధికారులు అన్నారు.

# ఓర్వకల్లు కారిడార్ కు గ్రీన్ సిగ్నల్

కర్నూలు, జూలై 12, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని ఓర్వకల్ నోడ్ కోసం తుది మాస్టర్ ప్లాన్‌ను ప్రకటించింది. ఈ మాస్టర్ ప్లాన్ 9,719 ఎకరాల భూమిని కవర్ చేస్తుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని ఓర్వకల్ నోడ్ కోసం తుది మాస్టర్ ప్లాన్‌ను సోమవారం ప్రకటించింది. ఈ మాస్టర్ ప్లాన్ 9,719 ఎకరాల భూమిని కవర్ చేస్తుంది.ప్రభుత్వ కార్యదర్శి ఎన్. యువరాజ్ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం, మొత్తం భూమిలో 52 శాతం పారిశ్రామిక అవసరాలకు కేటాయిస్తూ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కారిడార్ అథారిటీ ఈ తుది మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం తెలిపింది."ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కారిడార్ అథారిటీ ఆమోదించిన విధంగా, లోని ఓర్వకల్ నోడ్‌కు సంబంధించిన 9,718.84 ఎకరాలతుది మాస్టర్ ప్లాన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఉత్తర్వు ద్వారా ప్రచురిస్తోంది" అని యువరాజ్ జీవోలో పేర్కొన్నారు.ఓర్వకల్ నోడ్‌లో పారిశ్రామిక అవసరాల కోసం మొదటి దశలో 1,424 ఎకరాలు, రెండో దశలో 3,594 ఎకరాలు, మూడో దశలో 5,017 ఎకరాలను వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు. మిగిలిన భూమిని రవాణా, నివాస, వాణిజ్య, ప్రభుత్వ, సెమీ-పబ్లిక్ ప్రాంతాలు, పబ్లిక్ యుటిలిటీలు, రోడ్లు, గ్రీన్ ఏరియాలు, వాటర్‌బాడీలు వంటి మౌలిక సదుపాయాల కోసం దాదాపు సమాన దశల్లో ఉపయోగించనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక మూడు రాష్ట్రాలలో విస్తరించి ఉంటుంది. ఇది దేశంలోని మధ్య ప్రాంతాలను దక్షిణ ప్రాంతాలతో కలుపుతుంది.

# వలంటీర్ల వ్యవస్థపై కేడర్ గుర్రు

గుంటూరు, జూలై 12,వైసీపీ అధినేత వైఎస్ జగన్ గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలను వెనక్కు తీసుకుంటానని ముందు చెప్పాల్సి ఉంటుంది. అప్పుడే నేతల్లో కాస్త ధైర్యం కలుగుతుంది. 2019 ఎన్నికల్లో తొలి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ తీసుకున్న అనేక నిర్ణయాలు ఆయన ఓటమికి కారణాలయ్యాయి. అందుకే గతంలో తీసుకున్న నిర్ణయాలు మళ్లీ అధికారంలోకి వస్తే అమలుచేయబోనన్నహామీ జగన్ నుంచి స్పష్టంగా రావాల్సి ఉంటుంది. అప్పటి వరకూ కార్యకర్తలు, లీడర్లు వచ్చినప్పటికీ ఇంకా రెట్టించిన ఉత్సాహంతో మాత్రం పనిచేయరు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు పార్టీ నేతలతో పాటు కార్యకర్తలను కూడా ఐదేళ్ల పాటు ఇబ్బంది పెట్టాయి. ఎమ్మెల్యేలను ఉత్సవ విగ్రహాలుగా మార్చేశాడు. అసలు ఎమ్మెల్యేలకు, ప్రజలకు మధ్య సంబంధం లేకుండా జగన్ తానే ఒంటిచేత్తో రాష్ట్రాన్ని నడిపించాలన్న బిల్డప్ ఇచ్చేశాడు. బటన్ నొక్కుతున్నాను కదా? ఈవీఎంలో కూడా ఫ్యాన్ పై నొక్కుతారని భ్రమించి అడ్డగోలు నిర్ణయాలు తీసుకున్నారని ఇప్పుడువైసీపీ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. కేవలం వారు మనసులో దాచుకోవడం లేదు. వచ్చే ఎన్నికల తర్వాత జగన్ తన తీరును మార్చుకోవాలని కూడా నేతలు సూచిస్తున్నారంటే నేతలు ఏ మాత్రం హర్ట్ అయ్యారో వేరే చెప్పాల్సిన పనిలేదు. తాజాగా నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా ఇందుకు అద్దం పడుతున్నాయి. జగన్ వాలంటీర్ల వ్యవస్థను దూరం పెట్టాలని గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కార్యకర్తల సమావేశంలో వ్యాఖ్యానించారు. తాను కూడా ఈ విషయాన్ని జగన్ కు ఎప్పుడో చెప్పానంటూ ఆయన అన్నారు. అంటే వాలంటీర్ల వ్యవస్థ పార్టీని ఎంత డ్యామేజీ చేసిందో జగన్ కు ఈ పాటికి అర్థమయి ఉండాలి. కార్యకర్తలకు పనులు అప్పజెప్పాల్సిన జగన్ వాలంటీర్లను తీసుకుని వారి నెత్తిపై పెట్టడంతో ఇటు కార్యకర్తలు, అటు ఎమ్మెల్యేల మధ్య గ్యాప్ పెరిగిపోయింది.

# స్పోర్ట్స్ న్యూస్

# బెంగళూరు తొక్కిసలాట ఘటన.. వారే బాధ్యులు : రిపోర్ట్

ఐపీఎల్‌లో తొలి ట్రోఫీ నెగ్గిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు నిర్వహించతలపెట్టిన విజయోత్సవ ర్యాలీలో తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా తీవ్రగ్భ్రాంతికి గురి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. సుమారు 50 మంది వరకూ గాయపడ్డారు. ఇక ఈ ఘటనపై జ్యుడీషియల్ కమిషన్ తాజాగా రిపోర్ట్ వెల్లడించింది. ఈ రిపోర్ట్‌ను కమిషన్ సీఎం సిద్ధరామయ్యకు సమర్పించింది.జూన్ 4న బెంగళూరులోని



చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాట ఘటనకు ఆర్సీబీ కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్, ఈవెంట్ నిర్వాహకులు డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్, బెంగళూరు పోలీసులే బాధ్యులని వెల్లడించింది. క్రౌడ్‌ను కంట్రోల్ చేయడం సాధ్యం కాదని తెలిసినప్పటికీ వారు ఈ కార్యక్రమాన్ని కొనసాగించారని పేర్కొంది. విధి నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణంగా పేర్కొంది.ఈ ఘటనలో ప్రణాళిక, సమన్వయం, క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో లోపాలపై కమిషన్ దాదాపు నెల రోజుల పాటూ విచారణ జరిపింది. ఘటనాస్థలిని సందర్శించి ప్రత్యక్ష సాక్షులు, పోలీసు అధికారులు, కేఎస్‌సీఏ అధికారులు, ప్రభుత్వ ప్రతినిధుల నుంచి వాంగ్మూలాలను నమోదు చేసింది. ఈ విచారణలో స్టేడియం వద్ద భద్రతా ఏర్పాట్లు సరిగా లేవని గుర్తించింది. అంతేకాదు స్టేడియం లోపల 79 మంది పోలీసు సిబ్బంది మాత్రమే ఉన్నారని తెలిపింది. స్టేడియం బయట ఒక్క పోలీసు, చివరికి అంబులెన్స్‌లు కూడా లేవని విచారణలో గుర్తించింది. అంతేకాకుండా, కీలక అధికారులు ఘటనపై తక్షణమే స్పందించడంలో విఫలమయ్యారని విచారణలో తేలింది.కాగా, పద్దెనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్‌ని గెలుచుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టును సత్కరించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం గత నెల 4న నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట జరిగి 11 మంది మరణించగా, సుమారు 50 మంది గాయపడ్డారు. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని, ముందు జాగత్తగా తగిన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ ఆరోపించింది.తొక్కిసలాట ఘటనపై కర్ణాటక ప్రభుత్వం తొలుత మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆర్సీబీ, కేఎస్‌సీఏ, డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఎఫ్‌ఆర్‌లు కూడా నమోదు చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించింది. ఇక ఈ ఘటన నేపథ్యంలో బెంగళూరు పోలీస్ కమిషనర్, మరో ఇద్దరు ఐపీఎస్ అధికారులు సహా ఐదుగురు పోలీసు అధికారులను తమ విధుల నుంచి ప్రభుత్వం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ తొక్కిసలాట ఘటనలో ఇప్పటికే పలువురు అరెస్టయ్యారు.

# ఇది ఫేర్‌వెల్ కాదు.. మళ్లీ ఒకసారైనా వింబుల్డన్ ఆడుతా: నోవాక్ జోకోవిచ్

లండన్ : 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ కొట్టాలన్న జోకోవిచ్ ఆశకు మళ్లీ బ్రేక్ పడింది. వింబుల్డన్ సెమీస్ మ్యాచ్‌లో అతను వరల్డ్ నెంబర్ వన్ సిన్నర్ చేతిలో ఓటమిపాలయ్యాడు. 6-3, 6-3, 6-4 స్కోరుతో 38 ఏళ్ల జోకోవిచ్ పరాజయం పాలయ్యాడు. అయితే ఆల్ ఇంగ్లండ్ క్లబ్‌లో ఇదేమీ తన ఫేర్‌వెల్ మ్యాచ్ కాదు అని జోకో చెప్పాడు. వింబుల్డన్ కెరీర్‌ను ఇవాళ్టితోనే ముగించాలని భావించడం లేదన్నారు. కచ్చితంగా మళ్లీ వస్తానని, కనీసం ఒక్కసారైనా మళ్లీ వింబుల్డన్‌లో ఆడనున్నట్లు జోకోవిచ్ తెలిపాడు.



గతంలో వింబుల్డన్‌లో రోజర్ ఫెదరర్ 8 సార్లు టైటిల్ సాధించారు.ఆ రికార్డును సమం చేయాలని జోకోవిచ్ ట్రై చేస్తున్నాడు. కానీ ఈసారి కూడా జోకో ప్రయత్నం ఫలించలేదు.క్వార్టర్స్ మ్యాచ్ టైంలో స్వల్పంగా గాయపడ్డ జోకోవిచ్.. సెమీస్‌లో కష్టంగా మూమెంట్స్ ఇచ్చాడు. గాయం గురించి మాట్లాడాలని లేదని, ఉత్తమమైన ఆట ఆడేందుకు ఇష్టపడుతానని జోకో చెప్పాడు. అనుకున్నట్లుగా కోర్టులో కదలేకపోయానని, దాని పట్ల కొంత నిరాశగా ఉందన్నాడు. మూడవ సెట్‌కు ముందు ట్రైనర్‌తో ట్రీట్మెంట్ చేయించుకున్న జోకో ఆ తర్వాత కొంత రాణించినా.. మళ్లీ వరుసగా ఆరు గేమ్‌లను కోల్పోయాడు. ఫిట్‌నెస్ సమస్యలు ఉన్నా.. జోకో మాత్రం చాలా దూకుడుగానే ఆడుతున్నాడు.ఓపెన్ ఎరాలో ఓల్డెస్ట్ గ్రాండ్ స్లామ్ సింగిల్స్ చాంపియన్ కావాలని జోకో ట్రై చేస్తున్నాడు. గతంలో కెన్ రోజ్‌వాల్ 37 ఏళ్ల వయసులో 8 మేజర్ టైటిళ్లను గెలిచాడు. ఇక రోజర్ ఫెదరర్, రఫేల్ నాదల్ ఇద్దరూ 36 ఏళ్ల వయసులో చివరి గ్రాండ్‌స్లామ్ నెగ్గారు. ఈ ఏడాది జరిగిన మూడు గ్రాండ్‌స్లామ్స్‌లో జోకోవిచ్ సెమీఫైనల్లోకి ప్రవేశించాడు. తన కన్నా మెరుగైన ర్యాంకుల్లో ఉన్న ఆటగాళ్లను ఓడించాడు. కానీ సిన్నర్, అల్కరాజ్‌తో మాత్రం జోకో కాస్త గట్టి ఫైట్ ఎదుర్కోవాల్సి వచ్చింది. కచ్చితంగా సిన్నర్ లేదా అల్కరాజ్‌తో ఆడాలి.. వాళ్లు ఫిట్, యంగ్, షార్ప్‌గా ఉన్నారు. తాను మాత్రం సగం ఖాళీ ట్యాంక్‌తో వాళ్లను ఢీకొననున్నట్లు చెప్పాడు. కానీ అలాంటి మ్యాచ్‌లను గెలువలేమన్నాడు.

# ఆ నిర్ణయమే టీమిండియా కొంపముంచింది: ఇంగ్లండ్ మాజీ క్రికెటర్

ఇంగ్లండ్‌తో మూడో టెస్ట్‌లో బంతిని మార్చి టీమిండియా మూల్యం చెల్లించుకుందని ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ నాజర్ హుస్సేన్ అన్నాడు. బంతిని మార్చడంతో ఇంగ్లండ్ బ్యాటర్లు ఈజీగా పరుగులు రాబట్టారని తెలిపాడు. దాంతో ఇంగ్లండ్ అదనంగా 116 పరుగులు చేసిందని అభిప్రాయపడ్డాడు. లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ రెండో రోజు ఆటలో కొత్త బంతితో బుమ్రా నిప్పులు చెరిగాడు. వరుస ఓవర్లలో రెండు వికెట్లు తీసాడు. అయితే





కొత్త బంతిని తీసుకున్న తర్వాత 10 ఓవర్ల వ్యవధిలోనే బంతి ఆకారం దెబ్బతిన్నదని, మార్చాలని టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అంపైర్‌ను కోరాడు.గిల్ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న అంపైర్.. బంతిని మార్చాడు. అయితే మార్చిన బంతి 10 ఓవర్ల పాత బంతిలా లేదని, 20 ఓవర్ల పాత బంతిలా ఉందని అంపైర్‌తో శుభ్‌మన్ గిల్ వాగ్వాదానికి దిగాడు. సిరాజ్ కూడా మార్చిన బంతి సరిగ్గా లేదని అసంతృప్తిని వ్యక్తం చేశాడు. పాత బంతితో సీమ్, స్వింగ్ రాకపోవడంతో ఇంగ్లండ్ బ్యాటర్లు స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసి పరుగులు రాబట్టారు. 271 పరుగులకే 7 వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్.. బంతి మార్పు కారణంగా అదనంగా 116 పరుగులు చేసి 387 పరుగులకు ఆలౌటైంది. బౌలింగ్‌కు సహకరిస్తున్న బంతిని మార్చాలని కోరడం తనకు విచిత్రంగా అనిపించిందని నాజర్ హుస్సేన్ అన్నాడు.'బంతిని మార్చి టీమిండియా ఘోర తప్పిదం చేసింది. అయితే క్రికెట్‌లో బంతిని మార్చడానికి రెండు కారణాలు ఉంటాయి. బంతి ఆకారం దెబ్బతిన్నదని అంపైర్ భావించడం ఒకటైతే.. బౌలింగ్ అటాక్, కెప్టెన్ బంతితో ఏం చేయలేకపోతున్నామని, మార్చాలని అంపైర్‌ను కోరడం రెండో కారణం. కానీ ఉదయం బంతి అద్భుతంగా స్వింగ్ కావడంతో పాటు సీమ్ అయ్యింది. 63 బంతుల పాటు రెండు వైపులా స్వింగ్ అయ్యింది. బుమ్రా అద్భుతమైన స్పెల్‌ను వేసాడు. మరో ఎండ్‌లో సిరాజ్ బౌలింగ్‌లో క్యాచ్‌లు మిస్సయ్యాయి. బంతి వికెట్ కీపర్ వరకు బాగా క్యారీ అయింది. ఓ టెస్ట్ మ్యాచ్‌లో బంతి నుంచి కావాల్సిన మద్దతు బౌలర్లకు లభించింది.బౌలర్లకు అద్భుతంగా సహకరిస్తున్న బంతిని ఎందుకు మార్చాలనుకున్నారో నాకు అర్థం కావడం లేదు. బంతి మార్చడం లేదని శుభ్‌మన్ గిల్ వాగ్వాదానికి దిగాడు. ఇది నాకు చాలా విచిత్రంగా అనిపించింది. చేతిలో అద్భుతంగా స్వింగ్ అవుతున్న బంతిని మార్చి శుభ్‌మన్ గిల్ ఘోర తప్పిదం చేశాడు. డ్యూక్స్ బాల్స్ అస్థిరంగా ఉంటాయనే విషయం అందరికీ తెలుసు. బంతి మార్చిన తర్వాత కూడా గిల్ అంపైర్‌తో వాగ్వాదానికి దిగాడు. మార్చిన బంతి కూడా బాలేదని అసంతృప్తిని వ్యక్తం చేశాడు. ఇదంతా విచిత్రంగా అనిపించింది.'అని నాజర్ హుస్సేన్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 387 పరుగులకు ఆలౌటైంది. జోరూట్(199 బంతుల్లో 10 ఫోర్లతో 104) సెంచరీతో రాణించగా.. జెమీ స్మిత్(56 బంతుల్లో 6 ఫోర్లతో 51), బ్రైడన్ కార్స్(83 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 56) హాఫ్ సెంచరీలతో రాణించారు. బెన్ స్టోక్స్(44), ఒలీ పోప్(44) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(5/74) ఐదు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్(2/85), నితీష్ కుమార్ రెడ్డి(2/62) రెండేసి వికెట్లు పడగొట్టారు.

అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా.. నిలకడగా ఆడుతోంది. యశస్వి జైస్వాల్(13), శుభ్‌మన్ గిల్(16) కరుణ్ నాయర్(40) నిరాశపర్చినా.. రిషభ్ పంత్, కేఎల్ రాహుల్ ఆచితూచి ఆడుతున్నారు.

# క్రికెట్‌లో సంచలనం.. వరల్డ్ కప్ బెర్తుతో చరిత్ర సృష్టించిన ఇటలీ..!







యూరప్‌లో ఒకటైన ఇటలీ ఎరు చెబితే ఫుట్‌బాల్, టెన్నిస్ వంటి ఆటల్లోని రికార్డులే గుర్తుకు వచ్చేవి. కానీ, ఇప్పుడు క్రికెట్‌లో కూడా ఇటలీ సంచలనాలు సృష్టిస్తోంది. అంతర్జాతీయ క్రికెట్లో ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్న ఆ జట్టు ఏకంగా పురుషుల టీ20వరల్డ్ కప్ పోటీలకు అర్హత సాధించింది. వచ్చే ఏడాది భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న పొట్టి ప్రపంచకప్‌లో ఈ పసికూన ఆడనుంది. ఐసీసీ మెగా టోర్నీ బరిలో నిలవడవం ఇదే మొదటిసారి. టీ 20 వరల్డ్ కప్ యూరప్ క్వాలిఫయర్స్‌లో ఇరగదీసిన ఇటలీ.. విశ్వ వేదికపై తమ ఆగమనాన్ని ఘనంగా చాటాలని ఆరాటపడుతోంది.టీ 20 వరల్డ్ కప్ యూరప్ క్వాలిఫయర్స్‌లో జో బర్న్స్ కెప్టెన్సీలోని ఇటలీ అద్భుత విజయాలతో అదరగొట్టింది. నెదర్లాండ్స్, స్కాట్లాండ్ వంటి బలమైన జట్లను వెనక్కి నెట్టి చరిత్రలో తొలిసారి పొట్టి ప్రపంచకప్‌లో ఆడే అవకాశాన్ని దక్కించుకుంది. స్విట్జర్‌లాండ్‌లోని ది హేగ్‌లో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో నెదర్లాండ్స్ చేతిలో ఇటలీ ఓడిపోయింది.కానీ, నెట్ రన్‌రేటు మెరుగ్గా ఉండడంతో అందర్నీ ఆశ్చర్యపరుస్తూ వరల్డ్ కప్ బెర్తు కైవసం చేసుకుంది. దాంతో, ఆ జట్టు ఆటగాళ్ల సంబురాలకు హద్దే లేకుండా పోయింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇటలీ నిర్ణీత ఓవర్లలో 134 రన్స్ చేసింది. అనంతరం డచ్ టీమ్ లక్ష్యాన్ని ఛేదించినప్పటికీ అనుకున్న రన్‌రేటు సాధించలేదు. అయినా సరే వరల్డ్ కప్ బరిలో నిలిచింది.భారత్, లంక వేదికగా జరుగబోయే వరల్డ్ కప్ పోటీలకు ఇప్పటివరకూ 15 జట్లు అర్హత సాధించాయి. ఆతిథ్య భారత్, లంకతో పాటు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్, దక్షిణాఫ్రికా, కెనడా, బంగ్లాదేశ్, ఐర్లాండ్, నెదర్లాండ్స్ వెస్టిండీస్ న్యూజిలాండ్, యూఎస్ఏ, ఇటలీ జట్లు క్వాలిఫై అయ్యాయి. త్వరలో జరుగనున్న ఆసియా క్వాలిఫయర్, ఆఫ్రికా క్వాలిఫయర్ ఫలితాలతో మరో ఐదు బెర్తులు ఖాయం అవుతాయి.,

# ఎలాంటి వివాదాస్పద స్టేట్‌మెంట్లు ఇవ్వదలచుకోలేదు: బుమ్రా





లండన్: లార్డ్స్ మైదానం వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాంచ్చిపోయాడు. ప్రత్యర్థి బ్యాటర్లను తన బౌలింగ్‌తో ముప్పుతిప్పలు పెట్టాడు. 27 ఓవర్లలో 74 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. అయితే మూడో టెస్ట్‌లో జరిగిన బంతి మార్పు గురించి సర్వత్ర చర్చ జరుగుతోంది. ప్రస్తుత క్రికెటర్లు, మాజీలు దీని గురించి కామెంట్లు చేస్తున్నారు. అయితే బంతి మార్పునకు గురించిన ప్రశ్న బుమ్రాకు కూడా ఎదురైంది.

దీనికి బుమ్రా చాలా సరదగా సమాధానం ఇచ్చాడు. బంతిలో మార్పులను నియంత్రించడం కష్టమే అని చెప్పిన బుమ్రా.. దాని గురించి మాట్లాడి.. తన సొమ్మును పోగొట్టుకోనని అన్నాడు. తను చాలా కష్టపడి.. చాలా ఓవర్లు బౌలింగ్ చేశానని.. ఇప్పుడు వివాదాస్పద స్టేట్‌మెంట్లు ఇచ్చి చిక్కుల్లో పడనని పేర్కొన్నాడు. బంతిలో మార్పులను మనం మార్చలేమని.. అలాగే దానిపై పోరాటం చేయలేమని తెలిపాడు. దీనిపై మాట్లాడి మ్యాచ్ ఫీజు పోగొట్టుకోలేనన్నాడు. కొన్నిసార్లు నిర్ణయాలు మనకి అనుకూలంగా వస్తాయని.. కొన్నిసార్లు రావని స్పష్టం చేశాడు. ఇక లార్డ్స్ ఆనర్ బోర్డుపై తన పేరు ఎక్కడం చాలా సంతోషంగా ఉందని బుమ్రా తెలిపాడు.

# సంబరాలు చేసుకోవడానికి నేనేమైనా 22 ఏళ్ల కుర్రాడినా?: బుమ్రా

హైదరాబాద్: భారత్-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రా ఐదు వికెట్లు తీసుకున్నాడు. దీంతో లార్డ్స్ లో ఆనర్స్ బోర్డుపై బుమ్రా పేరు నమోదుకు అవకాశం దక్కించుకొని చరిత్ర సృష్టించాడు. టెస్టులో





బుమ్రా ఇప్పటివరకు 15 సార్లు ఐదు వికెట్లు తీసుకున్నాడు. విదేశీ గడ్డలో 12 సార్లు తీయగా భారత్ గడ్డపై మూడు సార్లు ఐదు వికెట్లు తీశాడు. విదేశాల్లో కపిల్ దేవ్, రవిచంద్రన్ అశ్విన్ 11 సార్లు ఐది వికెట్లు తీయగా ఆ రికార్డును బుమ్రా తన ఖాతాలో వేసుకున్నాడు.రెండో రోజు ఆట ముగిసిన వెంటనే బుమ్రా మీడియాతో మాట్లాడారు. ఐదో వికెట్ తీసుకున్న తరువాత తాను ఎక్కువగా సంబరాలు చేసుకోలేదని బుమ్రా తెలిపారు. మైదానంలో చాలా సేపు బౌలింగ్ చేయడంతో అలసిపోయానని వివరణ ఇచ్చాడు. ఐదో వికెట్ తీయగానే ఎగిరి గంతులు వేయడానికి తాను 22 ఏళ్ల కుర్రాడిని కాదు అని పేర్కొన్నారు. ఐదో వికెట్ తీసిన వెంటనే సంబరాలు చేసుకోకుండా బౌలింగ్ చేయడానికి వెళ్లానని తెలియజేశారు.లార్డ్స్ మైదానంలో భారత్-ఇంగ్లాండ్ మధ్యజరుగుతున్న మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా 43 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 145 పరుగులతో ఆటను కొనసాగిస్తోంది. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 387 పరుగులు చేసి ఆలౌటైన విషయం తెలిసిందే.

# మినపప్పుతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు.. బరువుకు చెక్, ఇంకా



మనం తీసుకునే ఆహారాలలో పప్పులకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు వంటి పప్పులు పోషకాలు సమృద్ధిగా ఉండి మనకు ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. ప్రస్తుత మనం మినపప్పు యొక్క ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకుందాం. సహజంగా మనం అందరి ఇళ్లలోనూ మినపప్పును ఎక్కువగా ఉపయోగిస్తాం. ప్రతిరోజు ఉదయం బ్రేక్ఫాస్ట్ చేసుకోవడానికి మినపప్పును వాడుతూ ఉంటాం. మినపప్పులో ఫుల్ పోషకాలు ఇడ్లీ, దోశ, వడ ఇలా మినప్పప్పు తో చేసే అనేక ఆహారాలు మన శరీరానికి కావలసిన పోషకాలను ఇస్తున్నాయి. మినప్పప్పు లో ప్రోటీన్, ఫైబర్, ఐరన్, మాంగనీస్, పొటాషియం, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. మినప్పప్పు లో ప్రోటీన్ మరియు ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది బరువు తగ్గించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్న వారికి మంచి ఎంపికగా చెప్పవచ్చు. మినప్పప్పుతో ఈ ఆరోగ్య ప్రయోజనాలు మినప్పప్పులో అధిక ప్రోటీన్ కంటెంట్ కండరాల నిర్మాణంలో దోహదం చేస్తుంది. ఇది మెటబాలిజాన్ని పెంచుతుంది. బరువు నిర్వహణలో సహాయపడుతుంది.మినప్పప్పులోని ఫైబర్ జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. మీరు ఎక్కువసేపు తృప్తిగా ఉండేలా చేస్తుంది. చిరుతిండ్లు తినాలనే కోరికను తగ్గిస్తుంది. ఈ పప్పు తక్కువ క్యాలరీలతో కూడి ఉంటుంది. మినప్పప్పును ఆహారంలో భాగంగా చేర్చడం అదనపు క్యాలరీలు జోడించకుండా అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఖనీలివతీవట ః ఎ రోజంతా చురుకుగా ఉండేలా చేసే మినప్పప్పు మినప్పప్పు లో ఉండే పోషకాలు బరువు తగ్గించే ప్రయత్నాలకు తోడ్పడుతూ మొత్తం ఆరోగ్యాన్ని మద్దతును ఇస్తాయి. ఐరన్ శక్తి స్థాయిలను పెంచుతాయి. మినప్పప్పుతో చేసిన ఆహారాలు మీరు రోజంతా చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. మినప్పప్పులో ఉండే పొటాషియం శరీరంలోని ద్రవ సమతుల్యతను నిర్వహించడంలో సహాయ పడుతుంది. హైబీపీ, డయాబెటిస్ కు మినప్పప్పుతో చెక్ మెగ్నీషియం కండరాల పనితీరుకు మద్దతు ఇస్తుంది. మినప్పప్పు ఎముకలకు బలాన్ని ఇస్తుంది. రక్తపోటును మెరుగుపరచటానికి, డయాబెటిస్ ను తగ్గించటానికి సహా యపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రక్త హీనతను నివారించటానికి కూడా మినప్పప్పు ఉపయోగపడుతుంది. మినప్పప్పు అనేక ప్రయోజనాలను అందించి నప్పటికీ, ప్రభావవంతమైన బరువు తగ్గడానికి సమతుల్య ఆహారం మరియు నిత్యం వ్యాయామం చేయడం అనేది అవసరం. మినప్పప్పును తీసుకునేవారు మితంగా తీసుకోవటం మంచిది.

# దానిమ్మ తొక్కే కదా అని పారేస్తున్నారా? ఈ బెనిఫిట్స్ తెలిస్తే వదిలిపెట్టరు!

దానిమ్మ గింజలు మాత్రమే కాదు దానిమ్మ తొక్కలు కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. చాలామంది దానిమ్మ గింజలు ఒలిచిన తర్వాత తొక్కలను పడేస్తూ ఉంటారు. అయితే దానిమ్మ గింజలలో, మాత్రమే కాదు తొక్కలలో ఉండే పోషకాలు మనకు బాగా ఉపయోగపడతాయి. దానిమ్మ తొక్కలలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఫైబర్ మరియు ఖనిజాలు ఉంటాయి. దానిమ్మ తొక్కలతో చాలా బెనిఫిట్స్ దానిమ్మ తొక్కలను మన ఆహారంలో భాగంగా చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. దానిమ్మ తొక్కలను ఎండబెట్టి పొడిలా చేసుకుని టీ చేసుకుని తాగవచ్చు. అంతేకాదు దానిమ్మ తొక్కల నుండి తీసిన సప్లిమెంట్లను కూడా మనం తీసుకోవచ్చు. దానిమ్మ తొక్కల పొడిని నీళ్లలో కలిపి పేస్టులా చేసి చర్మానికి, జుట్టుకి రాసుకుంటే కూడా మంచి ఫలితాలు ఉంటాయి. అసలు దానిమ్మ తొక్కలతో ఎటువంటి ఆరోగ్యప్రయోజనాలు కలుగుతాయి అనేది ప్రస్తుతం చూద్దాం.ని దానిమ్మ తొక్కలతో ఈ ఆరోగ్య ప్రయోజనాలు దానిమ్మ



తొక్కలతో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దానిమ్మ తొక్కల లోని ఫైబర్ మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. పేగు కదలికలను క్రమబద్ధీకరిస్తుంది. దానిమ్మ తొక్కలు గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి, శరీరంలోని కొలెస్ట్రాల్ ను నియంత్రించడానికి బాగా పనిచేస్తాయి. దానిమ్మ తొక్కలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు శరీరంలో మంటను తగ్గించడానికి కూడా దోహదం చేస్తాయి. దానిమ్మ తొక్కలతో అందం, ఆరోగ్యం దానిమ్మ తొక్కలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు నోట్లో బ్యాక్టీరియా పెరుగుదలను నియంత్రిస్తాయి. దంత సమస్యలను నివారిస్తాయి. దానిమ్మ తొక్కలు జుట్టు ఆరోగ్యానికి ఎంతో బాగా పనిచేస్తాయి. చుండ్రు నివారించడానికి, జుట్టు రాలకుండా ఉండడానికి పేస్టులా చేసుకుని తలకు పెట్టుకుంటే మంచిది. ఇక దానిమ్మ తొక్కలను టీ గా గాని, పొడిగా గాని చేసుకొని ఆహారంలో భాగంగా తీసుకోవడం చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. దానిమ్మ తొక్కలు ఇలా తీసుకుంటేనే బెస్ట్ చర్మం యవ్వనంగా కనిపించడానికి, ముడతలు రాకుండా, వృద్ధాప్య ఛాయలు లేకుండా ఉండడానికి దానిమ్మ తొక్కలు ఉపయోగపడతాయి. దానిమ్మ తొక్కలో క్యాన్సర్ ను నివారించే లక్షణాలు ఉన్నాయి. క్యాన్సర్ కణాల పెరుగుదలను ఇవి నిరోధిస్తాయి.ఇన్ని ప్రయోజనాలు ఉన్న దానిమ్మ తొక్కలను ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచిది. కాకుంటే మన ఆహారంలో దేనిని భాగంగా చేసుకున్నప్పటికీ దానిని మితంగానే తీసుకోవాలి. అధికంగా తీసుకోవడం అనర్థాలకు కారణం అవుతుంది.

# వాడిన నూనెను మళ్ళీ వాడుతున్నారా? అయితే హాస్పిటల్ లో బెడ్ కన్ఫర్మ్!

మనం వంట చేయడానికి రకరకాల నూనెలను ఉపయోగిస్తూ ఉంటాం. అయితే కొన్ని రకాల వంటలు చేసిన తర్వాత మళ్లీ ఆ నూనెను రీసైకిల్ చేసి వాడుతూ ఉంటాం. కానీ అలా రీసైకిల్ చేయడం ఏమాత్రం మంచిది కాదని వాడిన నూనెను మళ్లీ మళ్లీ వాడటం వల్ల ఆరోగ్యసమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మన సమాజంలో దీనిపైన పెద్దగా అవగాహన లేకపోవడం వల్ల ఇప్పటికి చాలామంది ఇళ్లల్లో వాడిన నూనెను మళ్లీ మళ్లీ వాడుతున్నారు. వాడిన నూనె మళ్ళీ వాడితే వచ్చే రోగాలివే ఒకసారి ఉపయోగించిన నూనెను మళ్లీ మళ్లీ వేడి చేయడం చాలా ప్రమాదకరమని, అది అనేక అనారోగ్యాలకు దారితీస్తుంది అని చెబుతున్నారు వైద్యులు. నూనెను మళ్లీ మళ్లీ వేడి చేయడం వల్ల అందులో హానికరమైన రసాయనాలు ఉత్పన్నమవుతాయని, ఇవి గుండె జబ్బులు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి అనేక అనారోగ్య సమస్యలకు కారణమవుతాయని




చెబుతున్నారు. నూనె పదేపదే వేడి చేస్తే ట్రాన్స్ ఫ్యాట్స్ పెరిగే ప్రమాదం నూనెని ఎక్కువగా వేడి చేసినప్పుడు అందులో ట్రాన్స్ ఫ్యాట్స్ పెరుగుతాయి. ఇవి ఆరోగ్యానికి హానికరంగా మారుతాయి. అంతేకాదు నూనె వేడి చేయడం వల్ల దాని నాణ్యత క్షీణించి రుచి కూడా మారిపోతుంది. పదేపదే వేడి చేసిన నూనెను వాడడం వల్ల అందులో విషపూరిత పదార్థాలు విడుదలై ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. నూనె మళ్ళీ మళ్ళీ వాడితే విషపూరిత రసాయనాల ఉత్పత్తి గారెలు, పూరీలు, పకోడీలు ఇతర తినుబండారాలు తయారు చేసినప్పుడు మిగిలిన నూనెను పార పోయకుండా మళ్లీ వినియోగించడం వల్ల క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని, అందులో ఉత్పన్నమయ్యే హానికరమైన రసాయనాలు శరీరంలో ఫ్రీ రాడికల్స్ పెరిగి కణాలను దెబ్బతీసేలా చేస్తాయని చెబుతున్నారు. ఇక తరచుగా వినియోగించిన నూనెను పదేపదే వినియోగించడం వల్ల హైపర్ టెన్షన్ వచ్చే సమస్య కూడా ఉందని హెచ్చరిస్తున్నారు. వంట నూనెల వినియోగంలో జాగ్రత్త అవసరం ముఖ్యంగా మాంసాహారాన్ని వేయించిన నూనెలను పదేపదే వాడితే అది మిమ్మల్ని కచ్చితంగా ఆసుపత్రి పాలు చేస్తుంది. హాస్పటల్లో బెడ్ రిజర్వ్ చేసుకునే పరిస్థితికి తీసుకువస్తుంది. కనుక ఆరోగ్యంగా ఉండాలని భావించేవారు వంట నూనెల వినియోగంలో జాగ్రత్త వహించాలి, నూనెను వాడుతున్నప్పుడు ఎంతసేపు వేడి చేశాం, ఎంత మొత్తంలో వాడుతున్నాం అనే విషయాలను తెలుసుకొని తదనుగుణంగా ప్రవర్తించాలి. లేదంటే అనవసరమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది.

# చింతపండే కదా అని తేలిగ్గా తీసి పారేశారో..!!





చింతపండు లేదా చింతకాయలతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అనేక ఆరోగ్య సమస్యలకు ఇది హోమ్ మెడిసిన్ గా ఉపయోగపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: చింతపండులో శక్తివంతమైన యాంటీమైక్రోబయల్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి హానికరమైన బాక్టీరియా, ఫంగస్‌తో పోరాడతాయి. తద్వారా ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. సహజ రోగనిరోధక శక్తిని కాలక్రమేణా పెంచుతాయి. కణాలను నష్టం నుండి కాపాడుతుంది: ఫినాలిక్స్ వంటి యాంటీఆక్సిడెంట్ అధికంగా ఉండే సమ్మేళనాలు చింతపండులో ఉన్నాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడం, క్యాన్సర్, గుండె సమస్యలు వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: చింతలోని సహజమైన పులుపు లక్షణాలు మలబద్ధకాన్ని నివారిస్తాయి. టార్టారిక్ ఆమ్లం ఉండటం వల్ల ప్రేగు కదలికలను మెరుగుపరుస్తుంది. ఇది ప్రతిరోజూ తేలికగా, సౌకర్యవంతంగా ఉండటానికి సహాయపడుతుంది. సాధారణ కడుపు సమస్యలను తగ్గిస్తుంది: చింతపండు కడుపు నొప్పి, అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. ముఖ్యంగా అజీర్ణం, ఉబ్బరం లేదా తేలికపాటి జీర్ణశయాంతర సమస్యలు తలెత్తితే చింతపండు తీసుకోవడం ద్వారా నివారించవచ్చుఊబకాయం తగ్గించే ఆహారాలు ఇవే!" గాయాలను నయం చేయడంలో సహాయపడుతుంది: చింతచిగురు, చింత చెట్టు బెరడు. గాయాలను నయం చేయడంలో సహాయపడతాయి. గాయాలను శుభ్రపరచడానికి, ఇన్ఫెక్షన్లను తొలగించడానికి, చర్మంపై పైపూతగా పూసినప్పుడు వేగంగా కోలుకోవడానికి మద్దతు ఇస్తుంది.రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: చింతగింజ సారం రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించగలదని అధ్యయనాల్లో తేలింది. ఇది సహజ మార్గాల్లో డయాబెటిస్ నిర్వహణకు ఉపయోగపడుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది: చింతపండు కొలెస్ట్రాల్ స్థాయి, రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ఆరోగ్యకరమైన హృదయ సంబంధ వ్యవస్థకు తోడ్పడుతుంది. గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. చింతపండును సాంప్రదాయకంగా జ్వరం, మలేరియా లక్షణాలను తగ్గించడానికి ఉపయోగిస్తారు. దీని పండు గుజ్జు, ఆకులు శరీర ఉష్ణోగ్రతను తగ్గించి ఉపశమనం కలిగిస్తాయి. పాము విషం ప్రభావాలను తగ్గిస్తుంది: చింతపండు గింజల సారం కొన్ని విష ఎంజైమ్‌ల ప్రభావాన్ని సైతం తగ్గించగలదని పరిశోధనలో తేలింది. ఇది గ్రామీణ ప్రాంతాల్లో పాము కాటు నుండి విషపూరిత ప్రభావాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాలేయం, శ్వాసకోశ ఆరోగ్యాన్ని కాపాడుతుంది: చింతపండులో హెపాటోప్రొటెక్టివ్, యాంటీ-ఆస్తమాటిక్ లక్షణాలు ఉన్నాయి. ఇది కాలేయాన్ని కాపాడుతుంది. ఆస్తమా, శ్వాసకోశ మంట లక్షణాలను తగ్గిస్తుంది. చింతపండు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి మరియు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. దీనిని ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని పొందవచ్చు.

# మీ కిడ్నీల ఆరోగ్యం మీ చేతుల్లోనే - ఈ పొరపాట్లు చేయద్దు..!!




కిడ్నీలు ముఖ్యమైన అవయవం. ఇవి రక్తాన్ని శుభ్రపరిచి, వ్యర్థ పదార్థాలను తొలగిస్తాయి. ఇతర అవయవాల మీద ఉన్న శ్రద్ధ కిడ్నీల పైన కొందరు చూపటం లేదు. ఫలితంగా కిడ్నీ సమస్యలు, రాళ్లు సహా ఇతర సమస్యల బారిన పడుతున్నారు. దీంతో, కిడ్నీ సమస్యలు రాకుండా ఉండేలా కొన్ని సూచనలు వైద్యులు చేస్తున్నారు. మూత్ర పిండాల వ్యాధి నరాలు, ఇతర అవయవాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది చివరికి గుండె జబ్బులు, స్ట్రోక్, రక్తహీనతకు దారితీస్తుందని నిపుణులు చెబుతున్నారు. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగినంత నీరు తాగటం చాలా ముఖ్యం. హైడ్రేట్ గా ఉండటం మూత్రాన్ని పలుచగా ఉండటంతో పాటుగా రాళ్ల ప్రమాదాన్ని తగ్గిస్తుందని వివరించారు. కనీసం ప్రతిరోజూ 8 నుంచి 10 గ్లాసుల నీరు తాగాలని సూచిస్తున్నారు. తాజా పండ్లు, తాజా కూరగాయలు, తృణధాన్యాలు, తక్కువ కొవ్వు లేదా కొవ్వు రహిత పాల ఉత్పత్తులు కిడ్నీ ఆరోగ్యా న్ని పెంచుతాయి. అధిక సోడియం, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కొవ్వులు అధికంగా ఉన్న పదార్థా లకు దూరంగా ఉండాలిని హెచ్చరిస్తున్నారు. రక్తపోటు నియంత్రణ లో లేకపోతే కిడ్నీలోని రక్త నాళాల మీద ఒత్తిడి పెరుగుతుంది. మూత్ర పిండాల ఆరోగ్యానికి వ్యాయామం ఉపకరిస్తుంది. రక్తంలో మోతాదు మించిన షుగర్ లెవల్స్ ఉండటం వల్ల దీర్ఘకాలంలో మూత్రపిండాలను దెబ్ బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం వల్ల మూత్ రపిండాల వ్యాధి ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. నాన్ స్టెరాయిడల్ యాంటీ ఇన్?ఫ్లమేటరీ డ్రగ్స్ వంటి కొన్ని నొప్పి నివారణ మందులు అధిక మోతాదులో లేదా దీర్ఘకాలంగా ఉపయోగించినప్పుడు కిడ్నీలకు హాని కలిగించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ధూమపానం రక్తనాళాలను దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజువారీ అలవాట్లను క్రమం తప్పకుండా పాటించడం వల్ల మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చుని నిపుణులు చెబుతున్నారు.






# మెగాస్టార్ మూవీకి ప్రత్యేక ప్రమోషన్



మెగాస్టార్ చిరంజీవి -అనీల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా షూటింగ్ వేగంగా ముందుకు సాగుతోంది. ఆర్ఎఫ్‌సిలో షూటింగ్ సాగుతోంది. నయనతార ఇందులో హీరోయిన్‌గా నటిస్తుండగా, ఈ కాంబినేషన్ పై అభిమానుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవితో చేస్తున్న ఈ ప్రాజెక్ట్ విషయంలో అయితే ఈ ప్రమోషన్‌కి మరింత వెయిట్ కలిగింది. సినిమా షూటింగ్ దశలోనే నయనతార క్యారెక్టర్ ఇంట్రడక్షన్‌తోనే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. ఇక తాజాగా.. ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన మరో స్పెషల్ సర్ప్రైజ్ బయటకు వచ్చింది. ప్రముఖ ఛానల్ జీ తెలుగు లో ప్రసారమయ్యే ఓ ప్రత్యేక కార్యక్రమంలో చిరంజీవి ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా హాజరయ్యారు. ఈ ఎపిసోడ్ త్వరలోనే టెలికాస్ట్ కానుండగా, ఇప్పటికే రిలీజైన ప్రోమో వైరల్‌గా మారింది. అసలే బుల్లితెర ప్రేక్షకులకి చిరంజీవి ప్రత్యక్షంగా కనిపించడం అంటేనే పండుగ లాంటిది. దీంతో మెగా అభిమానులు, టీవీ వీక్షకులు ఈ ఎపిసోడ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తానికి ఈ సినిమాని డిజైన్ చేయడంలో అనిల్ రావిపూడి ప్రత్యేకమైన వ్యూహంతో ముందుకెళ్తున్నట్లు- తెలుస్తోంది. టార్గెటెడ్ ప్రోమోషన్ రూపంలో సినిమా మీద బజ్‌ను నెమ్మదిగా పెంచుతున్నాడు. ఇది థియేటర్‌ల వద్ద మంచి ఓపెనింగ్స్ రాబట్టేందుకు ఉపయోగపడేలా ఉన్నది.

# నిర్మాతగానూ సక్సెస్ అందుకుంటున్న నాని

నటుడిగా మాత్రమే కాదు, నిర్మాతగా కూడా దూసుకుపోతున్నాడు నాని. నాని నిర్మించిన ప్రతీ సినిమా ఒక ప్రత్యేకతను కలిగి ఉండడంతో నిర్మాతగా ఆయన తీసే సినిమాలపై కూడా ప్రేక్షకులలో ఆసక్తి నెలకొంది. ఇటీవల 'కోర్ట్' మరియు 'హిట్ 3' వంటి సినిమాలతో నిర్మాతగా నాని భారీ విజయాలు అందుకున్నాడు. ముఖ్యంగా హిట్ ఫ్రాంచైజీ తన ప్రొడక్షన్ హౌస్ నుంచే కొనసాగుతుండటం గమనార్హం. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు సాధించాయి. అయితే ఈ ఫేజ్‌లో నటుడిగా కన్నా నిర్మాతగా నాని ఎక్కువ సక్సెస్‌లో ఉన్నాడన్నది పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. నాని సినిమా ఎంపికలో తన టేస్ట్‌కి తగిన కథలనే సెలెక్ట్ చేస్తాడు. కథను నిర్మాతగా కాకుండా, ఒక సాధారణ ప్రేక్షకుడిగా వినడం వల్లే అతడి జడ్జ్‌మెంట్ నూరుకి నూరుపాళ్లు సక్సెస్ అవుతుంది. 'అ!' సినిమాతో నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన నాని, తాజాగా హిట్ సినిమాతో తన స్థాయిని పెంచుకున్నాడు. నాని ..శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో చిరంజీవితో ఓ భారీ సినిమాను ప్రొడ్యూస్ చేయడానికి సిద్ధమవుతున్నాడు. ఇది అధికారికంగా ప్రకటించనప్పటికీ, ఇండస్ట్రీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్ గురించి జోరుగా చర్చ నడుస్తుంది..అయితే ఈ ప్రాజెక్టు కన్నా ముందు ఒక చిన్న బడ్జెట్ సినిమా కూడా నాని నిర్మాణంలో రాబోతున్నట్టు- సమాచారం. అయితే, దాని వివరాలు ఇంకా బయటకు రాలేదు. నటుడిగా నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ప్యారడైజ్' అనే సినిమా చేస్తున్నాడు. తర్వాత సుజిత్ డైరెక్షన్‌లో మరో భారీ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. నాని నిర్మాతగా తీసే ప్రతి ప్రాజెక్ట్‌కి తన మార్క్ టచ్ ఇవ్వడం, కాస్టింగ్ నుంచి క్రూ సెలెక్షన్ వరకు ప్రతీ స్టెప్‌లోను తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్లే ఆయన నిర్మాణంలో వస్తున్న సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి.







# రాజుగాని సవాల్ టీజర్ విడుదల

లెలిజాల రవీందర్, రితికా చక్రవర్తి హీరో హీరోయిన్ లుగా నటిస్తున్న చిత్రం 'రాజు గాని సవాల్'. లెలిజాల కమల ప్రజాపతి సమర్పణలో, ఎల్ ఆర్ ప్రొడక్షన్ బ్యానర్ పై లెలిజాల రవీందర్ నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా రక్షా బంధన్ పండుగ సందర్భంగా ఆగస్టు 8న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. దీంతో తాజాగా ఈ మూవీ టీజర్ ను జగపతి బాబు రిలీజ్ చేశారు. అనంతరం ఫిల్మ్ ఛాంబర్ లో ఏర్పాటు- చేసిన ప్రెస్ మీట్ లో ప్రముఖ నిర్మాత దామోదర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. 'ఇది నాకు ఫ్యామిలీ ఈవెంట్ లాంటిది.



బాపిరాజు గారు నాకు చాలా దగ్గరి వ్యక్తి. ఆయన ఏదైనా సినిమా తీసుకునే ముందు చాలా ఆలోచిస్తారు. 'రాజు గాని సవాల్' సినిమాను ఆయన తీసుకున్నారంటే అది తప్పకుండా బాగుంటు-ంది. బ్రదర్ సిస్టర్ సెంటిమెంట్ సినిమాలను మన ప్రేక్షకులు అద్భుతంగా ఆదరిస్తారు. ఈ సినిమా కూడా అలాంటి మంచి సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నా. అన్నారు. హీరో లెలిజాల రవీందర్ మాట్లాడుతూ.. రాజు గాని సవాల్' టీ-జర్ ను రిలీజ్ చేసిన జగపతి బాబు గారికి థాంక్స్. మా మూవీ హైదరాబాద్ కల్చర్ ను చూపిస్తూ, తెలంగాణలో ఫ్యామిలీ బాండింగ్ ను రిఫ్లెక్ట్ చేసేలా ఉంటుంది. ఇక్కడ బ్రదర్ సిస్టర్ మధ్యలో బాండింగ్ ఎలా ఉంటుంది, అలాగే కుటుంబంలో బంధాలు ఎలా ఉంటాయి, స్నేహితుల మధ్య ఉన్న రిలేషన్ ఎలా ఉంటుందని చూపించాం. హైదరాబాద్ లో జరిగే కల్చరల్ ఈవెంట్ లో ఎలాంటి ఇన్సిడెంట్స్ జరుగుతాయి అనేది సహజంగా తెరకెక్కించేందుకు లోయర్ ట్యాంక్ బండ్ లోని కవాడిగూడ లో రియల్ లొకేషన్స్ లో షూటింగ్ చేశాం. తెలంగాణ సంస్కృతి నేపథ్యంగా సాగే క్లాసిక్ మూవీ ఇది. ఈ సినిమా విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాం' అన్నారు. హీరోయిన్ రితికా చక్రవర్తి మాట్లాడుతూ.. 'మా సినిమాను సపోర్ట్ చేస్తూ మా మూవీ టీ-జర్ రిలీజ్ చేసిన జగపతిబాబు గారికి థ్యాంక్స్. ఈ చిత్రంలో నటించే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉంది. రాజు గాని సవాల్ సినిమా నేటివ్ ఎలిమెంట్స్ తో పక్కా లోకల్ గా ఉండి ఆకట్టు-కుంటు-ంది. ఈ సినిమాకు వర్క్ చేసిన ప్రతి ఒక్కరికీ నా బెస్ట్ విశెస్ అందిస్తున్నా. రాజు గాని సవాల్ సినిమా సక్సెస్ అవుతుందని మేమంతా ఆశిస్తున్నాను' అన్నారు.

# సిద్ధూ కొత్త సినిమా బడాస్




టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ . తాజాగా ఆయన మరో కొత్త సినిమాను ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ ఓ ఆసక్తికర పోస్టర్‌ను పంచుకుంది. 'బడాస్' పేరుతో ఇది రానున్నట్లు- తెలిపింది.రవికాంత్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది 'బడాస్' విడుదల కానుంది. మీరు ఇప్పటివరకూ హీరోలను, విలన్‌లను చూసి ఉంటారు. కానీ, ఇప్పుడు వారికి మించి చూస్తారు. ఈసారి కనికరం లేకుండా ఫైర్ సెట్ చేస్తాడు అని నిర్మాణ సంస్థ ప్రకటించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నారు సిద్ధూ జొన్నలగడ్డ. ఇటీవల 'జాక్' సినిమాతో ప్రేక్షకులను పలకరించారు. అయితే ఆ చిత్రం ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ప్రస్తుతం ఆయన 'తెలుసు కదా'లో నటిస్తున్నారు. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. నీరజ కోన దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది.

# మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

## వార్-2 మూవీపై కియారా ఆసక్తికర పోస్ట్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వార్ 2'ఒకటి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ (కి) ప్రధాన పాత్రల్లో నటించారు. కియారా అద్వాణీ హీరోయిన్‌గా కనిపించనున్నారు. తాజాగా ఆమె ఈ సినిమాపై పోస్ట్ పెట్టారు. ప్రపంచం దీన్ని ఎప్పుడు చూస్తుందా అని ఆసక్తిగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇటీవల ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు- తెలుపుతూ తారక్, హృతిక్‌లు పోస్ట్‌లు పెట్టారు. అందులో హృతిక్ పోస్ట్‌ను షేర్ చేసిన కియారా..ఈ సినిమా విషయంలో మీరెంత ఆసక్తిగా ఉన్నారో నేనూ అలానే ఉన్నాను. మీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఎన్టీఆర్‌తో కలిసి అయాన్ ముఖర్జీ సృష్టించిన అద్భుతాన్ని ప్రపంచం ఎప్పుడు చూస్తుందా అని ఎదురుచూస్తున్నాను. మన టీ-మ్ మొత్తం ఈ సినిమాకు ప్రాణం పోసిందని రాసుకొచ్చారు. ఇటీవల ఈ సినిమాపై పోస్ట్ పెట్టిన ఎన్టీఆర్.. హృతిక్ ఎనర్జీ తననెంతో ఆకర్షించిందని తెలిపారు. . హిట్ మూవీ 'వార్'కు సీక్వెల్ రూపొందిన స్పై థ్రిల్లర్ సినిమా ఇది. భారీ మల్టీస్టారర్‌గా రూపొందుతోన్న ఈ సినిమాను ప్రకటించిన నాటినుంచి ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి.




# ఆగస్ట్7న కూలీ ప్రీ రిలీజ్ ఈవెంట్

తమిళ్ సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న తాజా చిత్రం 'కూలీ'. తమిళ టాప్ దర్శకుడు లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అక్కినేని నాగార్జున, కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర, మలయాళ నటు-డు సౌబిన్ సాహిర్, కట్టప్ప సత్యరాజ్ వంటి స్టార్స్ నటిస్తున్న ఈ బిగ్గెస్ట్ మల్టీస్టారర్ ఆగస్టు 14న వరల్డ్ వైడ్ రిలీజ్ కాబోతుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ స్టార్ట్ చేస్తూ చికిటు- అని సాగే ఫస్ట్ లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. తెలుగులోను ఈ సినిమాను భారీ అయితే తెలుగు స్టేట్స్ లో భారీ ఓపెనింగ్ రాబట్టాలంటే ఇప్పుడున్న బజ్ సరిపోదు. అందుకోసం రజినీ రంగంలోకి దిగాలి. ఈ నేపథ్యంలోనే కూలీ తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నారు. అందుకోసం ఆగస్టు 7 డేట్ ను ఫిక్స్ చేసారు తెలుగు పంపిణీదారులు. ఈ ఈవెంట్ కు సూపర్ స్టార్ రజనీకాంత్ తో పాటు- లోకేష్ కనగరాజ్, అక్కినేని నాగార్జున హాజరుకానున్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**